www.quicktodaynews.com

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 150 | మంగళవారం, ఫిబ్రవరి 20 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## మూసీ క్లీనింగ్ ప్రక్రియ

# త్వరగా పూర్తిచేయాలి

- మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన
- హెచ్ఎండీఏ అధికారులతో సీఎం సమీక్ష



**హైదరాబాద్,(క్విక్ టుడే ) :** మూసీ నదీ పరివాహక అభివృద్ధిపై నానక్‌రామ్ గూడ హెచ్ఎండీఏ కార్యాలయంలో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ రివర్ బౌం డరీస్ లొకేషన్ స్కెచ్ తో పాటు పలు వివరా లను సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మూసీ అభివృద్ధి ప్రక్రియ వీలైన ంత త్వరగా ప్రారంభించేందుకు కసరత్తు పూర్తి చేయాలని అధికారులకు సీఎం ఆదేశం ఇచ్చారు. ఇందుకోసం ముందుగా మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం తెలిపారు. అధికారులకు పని విభజన చేసి.. మూసీ నదీ పరివాహక అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రివ్యూ అనంతరం.. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కూడా వెళ్లారు. కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో భేటీ కానున్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఎంపిక, రాష్ట్రంలో కార్పొరేషన్ పదవుల భర్తీ, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై హైకమాండ్‌తో రేవంత్ చర్చించనున్నట్లు సమాచారం తెలుస్తోంది.



## మేడారానికి పోటెత్తిన

# భక్తులు



**మేడారం,(క్విక్ టుడే ) :** రెండేళ్లకు ఒక్కసారి జరిగే అతి పెద్ద గిరిజన మేడారం జాతరకు భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. భక్తులు సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి టీఎస్ఆర్టీసీ స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసింది. రాష్ట్రము నలుమూలల నుంచి మేడారం చేరుకునేందుకు ప్రత్యేక రవాణా సదుపాయాలను కల్పించింది. ఖమ్మం, వరంగల్ బస్టాండ్లలో ప్రత్యేక క్యూలు సిద్ధం చేశారు అధికారులు. ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరకు సమయం ఆసన్నమైంది. మేడారం మహా జాతర ఎల్లుండి నుంచి ప్రారంభం కానుంది. దానిలో భాగంగా.. నాలుగు రోజులు ముందుగానే మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు నడుపుతోంది టీఎస్ఆర్టీసీ. ఆదివారం నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ అధికారులు.. ఖమ్మం రీజియన్ నుండి 494 సర్వీసుల ఏర్పాటు చేశారు. మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఖమ్మం రీజియన్‌లోని ఏడు డిపోల పరిధిలో 11 టీఎస్ఆర్టీసీ పాయింట్ల దగ్గర మౌలిక వసతుల ఏర్పాట్లపై అధికారులు వారం రోజులుగా దృష్టి సారించారు. ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, ఇల్లెందు, చర్ల, టేకులపల్లి, పాల్వంచ, మంగపేట, వెంకటాపురం, ఏటూరునాగారం నుంచి మేడారం జాతరకు స్పెషల్ బస్సులు నడుపుతున్నారు. మేడారం వెళ్లేందుకు మణుగూరు ఏటూరు నాగారం మీదుగా కొన్ని సర్వీసులు.. ఇల్లెందు- గుండాల మీదుగా మరికొన్ని బస్సులు నడిపేలా అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు.



## మరోమారు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి!!

**హైదరాబాద్,(క్విక్ టుడే ) :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరపనున్నారు. అలాగే నామినేటెడ్ పదవులు, పార్టీలో చేరికలపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ లోక్ సభ టిక్కెట్ల కోసం పోటీ పడుతున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆశావహుల నుంచి భారీ స్పందన లభించింది. ప్రతి నియోజకవర్గానికి భారీగా పోటీ నెలకొంది. ప్రతి చోట టిక్కెట్ కోసం పోటీ తీవ్రంగా ఉంది. మరోవైపు పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి చాలా మంది బలమైన నేతలు వచ్చారు. వారంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలన్న యోచనలో ఉన్నారు. దీంతో కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ల కోసం పోటీ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది. ఎంపీ అభ్యర్థులపై ఎంపికపై కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చలు జరపనున్నారు.

## గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల

### 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్

**హైదరాబాద్,(క్విక్ టుడే ) :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 563 పోస్టులతో గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు టీఎస్పీఎస్సీ పేర్కొంది. గతంలో 503 పోస్టులతో ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ వెబ్‌నోట్ విడుదల చేసిన గంటల వ్యవధిలో కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. మే లేదా జూన్‌లో ప్రిలిమినరీ పరీక్ష..

## నేటినుంచి బిజెపి ప్రచార

# రథయాత్రలు

- పలు నియోజకవర్గాల్లో ముమ్మర ప్రచారం - లోక్‌సభ సీట్లు లక్ష్యంగా ప్రచారపర్వం
- నేడు భాగ్యలక్ష్మి ఆలయం వద్ద రథాలకు పూజలు



**హైదరాబాద్,(క్విక్ టుడే ) :** ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో తెలంగాణలో బీజేపీ ప్రచార కార్యక్రమాలు ప్రారంభించింది. ఇప్పటి నుంచి జనంలోకి వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. తమకు తొలి నుంచీ కలిసొచ్చే హిందూ ఓటు బ్యాంకును సంఘటితం చేసేందుకు బీజేపీ రథయాత్రలకు శ్రీకారం చుట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవడంతో... ఈసారి లోక్ సభ ఎన్నికలపై ప్రత్యేకంగా కమలం పార్టీ దృష్టి సారించింది. కొత్త సీట్ల సంగతి ఎలా ఉన్నా...గతంలో గెలిచిన చోట్ల సీట్లు చేజారి పోకుండా హిందూకార్డును ప్రయోగిస్తోంది ..రథయాత్రకు బిజెపి మంగళవారం నుంచి శ్రీకారం చుట్టబోతోంది .ఈనెల 20 నుంచి తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ రథయాత్రలకు శ్రీకారం చుట్టనుంది. చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రచార వాహనాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పూజలు చేసి ప్రారంభించనున్నారు. 5 క్లస్టర్లుగా 16 ఎంపీ సెగ్మెంట్‌లలో జరిగే ఈ రథయాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్రమంత్రులు పాల్గొననున్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడంపై కన్నేసిన బీజేపీ...దేశవ్యాప్తంగా ఎంపీసీట్లు గెలవడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. పైగా ఎన్డీఏ 400 సీట్లు గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈక్రమంలో ఎట్టిపరిస్థితుల్లోనూ తెలంగాణలో పది ఎంపీ సీట్లు గెలుచుకోవాలని బీజేపీ కేంద్ర అధినాయకత్వం రాష్ట్ర నేతలను ఆదేశించింది. అందులో భాగంగానే విజయ సంకల్ప రథయాత్రలకు ఆ పార్టీ శ్రీకారం చుడుతోంది. ఈ నెల 20 నుంచి నాలుగు చోట్ల నుంచి ఈ రథయాత్రల ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ యాత్రలు మార్చి 1న ముగించేలా ఏర్పాట్లు చేశారు. చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద జరిగి ప్రచార రథాల పూజా కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితోపాటు ఎంపీలు బండి సంజయ్, లక్ష్మణ్, ఈటెల రాజేందర్ సహా పార్టీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. ల్గ÷దరాబాద్ మినహాయించి 16 ఎంపీ స్థానాలను ఐదు క్లస్టర్లుగా రాష్ట్రాన్ని విభజించారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో మూడు నుంచి నాలుగు ఎంపీ స్థానాలు ఉండనున్నాయి. ఈ ఐదు క్లస్టర్లకు తెలంగాణలోని చారిత్రక ప్రదేశాల పేర్లు పెట్టారు. ÷ూగ్యలక్ష్మి క్లస్టర్: ఈ కస్టర్ పరిధిలో మూడు ఎంపీ సెగ్మెంట్లు రానున్నారు. మంగళవారం భువనగిరిలో ప్రారంభం కానున్న రథయాత్ర 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ హైదరాబాద్ లోయాత్ర ముగియనుంది.

## గృహజ్యోతి అమలుకు సిద్ధమవుతున్న

# మార్గదర్శకాలు

### అర్హులను తేల్చేపనిలో అధికారులు




**హైదరాబాద్,(క్విక్ టుడే ) :**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. ఇచ్చిన ఆరు హామీలను నెరవేరుస్తామని చెప్పిన రేవంత్ సర్కార్.. చెప్పిన మాట ప్రకారం ఒక్కోహామీని అమలు చేస్తూ వస్తోంది. ఇటీవలే మరో రెండు పథకాల అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలుపగా.. వాటి అమలుకు కార్యాచరణ సిద్ధమవుతోంది. అందులో గృహజ్యోతి అమలుకు మార్గదర్శకాలు సిద్ధమయ్యాయి. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పథకం అమలుకు ముహూర్తం ఖరారైంది. అయితే.. నెలకు 200 యూనిట్లకు మించి విద్యుత్ వాడినవారికి ఈ పథకం వర్తించదు. ఇప్పటికి ఈ పథకం కోసం కోటి 9 లక్షల, 1255 దరఖాస్తులు రాగా.. వాటిలో 64 లక్షల 57 వేల 891 మంది తెల్లరేషన్ కార్డుదారులు ఉన్నారు. గృహజ్యోతి అమలుకు ఏటా.. రూ.4,164.29 కోట్ల ఖర్చు ఉంటుందని రాష్ట్ర ఇంధనశాఖ అంచనా వేసింది. అలాగే పథకానికి ఎవరెవరు అర్హులవుతారో తేల్చే అంశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.మార్చి 1వ తేదీ నుంచి గృహజ్యోతి పథకం అమల్లోకి రానుండగా.. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరా పథకం అమలు విషయంలో కొన్ని షరతులు వర్తిస్తాయి. గత ఆర్థిక సంవత్సరం 2022-23 నెలకు సగటున వాడిన విద్యుత్ కు అదనంగా 10 శాతం విద్యుత్ ను మాత్రమే గృహజ్యోతి పథకం కింద ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయనుంది. 2022-23లో నెలకు సగటున 200 యూనిట్లకు మించి విద్యుత్ ను వాడినట్లైతే ఈ పథకం వర్తించదు. లబ్ధిదారుడి రేషన్ కార్డు ఆధార్ తో అనుసంధానమై ఉండాలి.

## నేటి నుండి

# "సమతా కుంభ్-2024"

### సీఎం రేవంత్‌ను కలిసిన త్రిదండి చినజీయర్ సమతా కుంభ్-2024కు ప్రత్యేక ఆహ్వానం



**హైదరాబాద్,(క్విక్ టుడే ) :** ముచ్చింతల్‌లోని రామానుజ విగ్రహం, సమతా స్ఫూర్తిని చాటుతున్న తీరును విశదీకరించారు. ఈ దివ్యభవ్య కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతానని చిన్నజీయర్ స్వామీజీతో చెప్పడంతో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు పోలీసు ఉన్నతాధికారులు.శంషాబాద్ మండలం ముచింతల్‌లో 20వ తేదీ నుండి 3మార్చి వరకు భగవద్ రామానుజుల "సమతా కుంభ్-2024" నిర్వహించనున్నారు. ఈ మహోత్సవానికి రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, జీయర్ సంస్థల ముఖ్యులు ఎర్నేని రామారావులు కలసి ఆహ్వానించారు.సమతా కుంభ్ 2024 మహోత్సవాలకు విచ్చేయవలసిందిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్. ఈ సందర్భంగా ఫిబ్రవరి 19న ఉదయం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు స్వామీజీ. ముఖ్యమంత్రికి మంగళాశాసనాలు అందించారు.శ్రీ రామానుజాచార్య-108 దివ్యదేశాల బ్రహ్మోత్సవాలకు విచ్చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. జగదాచార్యులైన భగవత్ రామానుజుల జీవిత విశేషాలను ముఖ్యమంత్రికి వివరించారు.

# నూతన డీఎస్పీ శివరాంరెడ్డిని సన్మానించిన బంజారా సంఘం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. పిభ్రవరి 19 (క్విక్ టుడే ) :** నల్లగొండ జిల్లా డీఎస్పి కార్యాలయంలో నూతన డీఎస్పీ శివరాం రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సంఘం గిరిజన నాయకులు హృదయపూర్వకంగా తలపాగా చుట్టి శాలువాతో సత్కరించి ఘనంగా పూల బొకేలతో నాయకులు కలసి సన్మానించారు. ఆల్ ఇండియా బంజారా సంఘం గిరిజన నాయకులు జిల్లా గిరిజన అధ్యక్షులు ఆంగోతు ప్రవీణ్ నాయక్ నల్లగొండ జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు కేళవత్ నగేష్ నాయక్ లీగల్ అడ్వైజర్ రమావత్ నాగార్జున నాయక్ సురక్ష హాస్పిటల్ లాలూ నాయక్ కోర్ర లింగ నాయక్ నరసింహ నాయక్ మాజీ సర్పంచ్, ఆంగోత్ విజయ్ నాయక్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఏఎస్పీ రాములు నాయక్ ను సన్మానించిన సమాచార హక్కు సాధన సమితి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 19. (క్విక్ టుడే ) :** నల్లగొండ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా నియామకమైన రాములు నాయక్ ని సమాచార హక్కు సాధన సమితి ఆధ్వర్యంలో వారికి బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసారు . తదనంతరం సమాచార హక్కు చట్టం పట్ల జిల్లాలో ఉన్న పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన పి ఐ ఓ లకు ఒకరోజు శిక్షణ ఇచ్చి సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలయ్యే రీతిలో సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేయాలని కోరారు . వెంటనే ఏఎస్పి రాములు నాయక్ స్పందిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారని సమాచార హక్కు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ గాదెపాక మధు కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో నల్లగొండ అసెంబ్లీ కన్వీనర్ పెరిక అభిలాష్ సమితి సభ్యులు రవి కిరణ్ మహేష్, నవీన్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ వాహిని ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ శోభాయాత్ర

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 19. (క్విక్ టుడే ) :** నల్లగొండ పట్టణంలో శివాజీ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ నల్గొండ జిల్లా కార్యవాహ బంటు జనార్ధన్, వన్ టౌన్ సిఐ సత్యనారాయణ, టూ టౌన్ సిఐ కొండల రెడ్డి, ట్రాఫిక్ సీఐ డానియల్, వన్టౌన్ ఎస్ఐ శంకర్ టూ టౌన్ ఎస్ఐ సురేష్, ఎస్సై నాగరాజు జెండా ఊపుతూ శోభాయాత్రను ప్రారంభించారు. ఈ శోభాయాత్ర రామగిరి రామాలయం నుండి ప్రారంభం అయ్యి నేరుగా శివాజీ నగర్ వరకు



శివాజీ విగ్రహం వరకు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ కార్యవాహ బంటు జనార్ధన్ పాల్గొని వారు మాట్లాడుతూ హిందువుల యొక్క హిందూ జాతి పతనాన్ని కోరుకున్నటువంటి మొగలుల పాలకుడు ఔరంగాజేబ్ కాలంలో హిందూ సామ్రాజ్యాన్ని మహారాష్ట్రలో స్థాపించి దేశంలో ఉన్న హిందువులందరికి ఆత్మస్థైర్యాన్ని నింపిన హిందువులందరికి ఆరాధ్యుడైన చత్రపతి శివాజీ మహారాజ్ నేటి యువతకు ఎంతో ఆదర్శం అని తెలిపారు.హిందూ, ముస్లిం అని బేధాలు లేకుండా రాజ్యపాల చేసినటువంటి ఒక గొప్ప మహానుభావుడు అన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ అని, వారి యొక్క అడుగుజాడల్లోనే నేటి హిందూ సమాజం నడుస్తూ, ప్రపంచంలోనే హిందూజాతి సగర్వంగా తలెత్తుకొని నిలబడేలా నేడు హిందూ సమాజం ఉన్నది అంటే అది చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క గొప్పతనం అనిఅన్నారు.
,వారి ఆదర్శాన్ని ముందుకు తీసుకెళ్తూనే నేడు మనం అయోధ్యలో భవ్యమైన రామ మందిర నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందిఅన్నారు .హిందూ యువతకు చత్రపతి శివాజీ యొక్క ఆదర్శాలు ,ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క పరిపాలన విధానం నేటికీ తెలుసుకొని పరిపాలన కొనసాగించాలని, అంతర్గత శత్రువులను గమనించి ఈ దేశాన్ని కాపాడాల్సిందిగా వారు పిలుపునివవడం ఇవ్వడం జరిగింది, శివాజీ యొక్క చరిత్ర గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షులు తరాల నరేష్, పట్టణ కన్వీనర్ సాయి, ధనుష్, శేకర్, సతీష్,అనిల్,పవన్ మరియు హిందు వాహిని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు మూడు అవార్డులు







**నాచారం, క్విక్ టుడే :** ఫిబ్రవరి 15న జరిగిన కేంబ్రిడ్జ్ స్కూల్ కాంక్లేవ్ - సౌత్ ఏషియా, ఎక్సలెన్స్ రికగ్నిషన్ అవార్డ్స్ వేడుకలో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు ప్రతిష్టాత్మక 'ది ఇన్నోవేటివ్ టీచింగ్ ఎక్సలెన్స్, 'బెస్ట్ కేంబ్రిడ్జ్ స్కూల్ ఫర్ ఎర్లీ ఇయర్స్ ఎడ్యుకేషన్' 'ది అవుట్ స్టాండింగ్ అచీవ్మెంట్ అవార్డు-సౌత్ ఏషియా' అనే మూడు అవార్డులు దక్కాయి. ఈ నేపథ్యంలో సోమవారం స్కూల్ క్యాంపస్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత రావు మాట్లాడుతూ.. ఈ అవార్డులు రావడం తమకెంతో ఆనందంగా, ప్రోత్సాహాన్ని అందించాయన్నారు. గత దశాబ్ద కాలంగా నిబద్ధత, అంకితభావంతో విద్యను అందిస్తున్నామన్నారు. స్కూల్ యాజమాన్య నిబద్ధత, ఉపాధ్యాయుల అంకిత భావం, విద్యార్థుల కోసం రూపొందిస్తున్న పరిశోధనాత్మక కరిక్యులమ్, హై స్టాండర్డ్స్ కు గుర్తింపుగా లభించాయని సునీత రావు అన్నారు. విద్యను అందించడంలో డైరెక్టర్ మల్కా పల్లవి, సీఈఓ మల్కా యశస్వి ఎప్పుడూ కొత్త ఒరవడికి నాంది పలుకుతుంటారని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని డిపిస్ చైర్మన్ మల్కా కొమరయ్య తెలిపారు.

# పీఎం విశ్వకర్మ పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

## -నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 19 (క్విక్ టుడే ) :**

ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హులైన వృత్తుల వారందరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం పై జిల్లా పరిశ్రమల శాఖ నిర్వహించిన ఒక రోజు సెమినార్,అవగాహన సదస్సునిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం మంచి ఉపయోగకరమైనదని, ముఖ్యంగా కులవృత్తి చేసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకం కింద కేవలం 5 శాతం తక్కువ వడ్డీకి రుణం పొందవచ్చని, సబ్సిడీ సైతం ఉంటుందని, వివిధ వృత్తులు చేసుకునే వారికి శిక్షణ ఇవ్వడం ,మార్కెటింగ్ తో పాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇదివరకే కులవృత్తి చేసుకునేవారు వారి వృత్తిలో నిరంతరం కొనసాగడమే కాకుండా వారి నైపుణ్యాలను ఇంకా పొందించుకోవచ్చున్నారు. ఇప్పటివరకు ఈ పథకం కింద జిల్లాలో సుమారు 11,000 మంది నమోదు చేసుకున్నారని, జిల్లా, మండలం, గ్రామీణ స్థాయిలో ప్రధానమంత్రి విశ్వకర్మ




పథకం కింద యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. నల్గొండ జిల్లాలో టెక్స్ టైల్ కు మంచి అవకాశం ఉన్నందున దానిపై నేత కార్మికులు దృష్టి సారించవచ్చని అన్నారు. మొదటిసారి లక్ష రూపాయల వరకుఎలాంటి గ్యారెంటీ లేకుండా రుణం పొందవచ్చని,తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లిస్తే తిరిగి ఎక్కువ మొత్తంలో రుణం తీసుకొనే అవకాశం ఉందని, అందువల్ల అర్హులైన వృత్తుల వారందరూ ఈ పథకం కింద నమోదు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి నమోదు చేసుకోవాలని చెప్పారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఎం ఎస్ ఎం ఈ కో-ఆర్డినేటర్ నవీన్, మెప్మా పీడీ కరుణాకర్, మహిళాశిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, 18 కులవృత్తుల సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# హెూల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీని రద్దు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం

**నల్లగొండ టౌన్. ఫిబ్రవరి 19.(క్విక్ టుడే) :**

హెూల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ ని రద్దుచేసి ఇంటి యజమాని పేరుతో డిమాండ్ నోటీసు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం కోరారు. సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లను కలిసి వినతి పత్రం సమర్పిం,చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ వారు ఇంటి పన్నుల కోసం ఇస్తున్న డిమాండ్ నోటీసులో హెూల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ అని ఇస్తున్నారని, ఈ విధానాన్ని వెంటనే రద్దుచేసి ఇంటి యజమాని పేరు డిమాండ్ నోటీసులో వచ్చే విధంగా ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీలో విలీన గ్రామాలు, శివారు ప్రాంతాలలో పేదలకు ప్రభుత్వం ద్వారా ఇచ్చిన ఇండ్లు, విలీన గ్రామాల్లో గ్రామ కంఠం భూములలో అనేక సంవత్సరాలుగా పేదలు ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని అన్నారు. వారికి మున్సిపాలిటీ వారు ఇంటి నెంబర్ కేటాయించి యజమాని పేరు పెట్టకుండా హెూల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ అని డిమాండ్ నోటీస్ ఇస్తున్నారని అన్నారు. దీనిలో ఇంటి యజమాని పేరు లేకపోవడంతో ఇంటి పన్ను ఎవరు కట్టడం లేదు. భూ తగాదాలు జరుగుతున్నాయని అన్నారు. విలీన గ్రామ పంచాయతీలు, శివారు ప్రాంతాల్లో పేదలకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇచ్చింది. ఈ ఇండ్లకు గత పది సంవత్సరాల టాక్స్ ఒకేసారి వేయడంతో విలీన ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేదలకు ఇంటి పన్ను



డిమాండ్ నోటీసులో హెూల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ ని రద్దుచేసి, విచారణ చేసి ఇంటి యజమాని పేరు వచ్చే విధంగా గత పాత బకాయిలు రద్దుచేసి 2023 -24 సంవత్సరానికి సంబంధించి డిమాండ్ నోటీస్ ఇచ్చి ఇంటి పన్నులు వసూలు చేస్తే అందరూ కట్టడం జరుగుతుందని తెలిపారు. తద్వారా మున్సిపల్ కు ఆదాయం పెరుగుతుంది. పేదలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యను అర్థం చేసుకొని హెూల్డర్ ఆఫ్ ది ప్రాపర్టీని రద్దుచేసి ఇంటి యజమాని పేరుతో డిమాండ్ నోటీసు ఇవ్వాలని కోరారు. విలీన పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటా యించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# మినీ అంగన్వాడీ వేతనాలు సకాలంలో చెల్లించండి

## – కమిషనర్ ను కోరిన ఆడెపు వరలక్ష్మీ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 19 (క్విక్ టుడే) :** సరైన టైమ్ కు వేతనాలు పడక ఎన్నో ఇబ్బందులు పడుతున్నాము అని, అంగన్వాడీ వేతనాలు సకాలంలో చెల్లించాలని మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి కోరారు. మహిళ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీ ని హైద్రాబాద్ లోని కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా గౌరవ వేతనాలు పడక అంగన్వాడీ టీచర్లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని కోరారు. బడ్జెట్ కారణంగా వేతనాలు ఆలస్యం అయిందని ఈ వారం రోజుల్లో వేతనాలు అందరికీ వేస్తామని కమిషనర్ తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీనే గౌరవ వేతనం, ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్నట్లుగా అదే రోజు చెల్లించాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు కోయేటి రేణుక, బానోత్ లత పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ - జూనియర్ కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (క్విక్ టుడే) :** సూర్యాపేట జిల్లా చింతలపాలెం లో జరుగుతున్న సబ్ – జూనియర్ రాష్ట్రస్థాయి బాలుర కబడ్డీ పోటీలకు నల్గొండ పట్టణంలోని చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ కు చెందిన ఇద్దరు కబడ్డీ క్రీడాకారులు నల్గొండ జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైనారని క్లబ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. నడ్డి వెంకటేష్ పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి మరియు మొగిలి నగేష్ వేములపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన వారని ఇద్దరు క్రీడాకారులు పాఠశాల దశ నుండే క్లబ్ లో చేరి నిరంతరం సాధన చేస్తూ ఎంపికైనరని తెలియజేస్తూ, క్రీడాకారులలో ఉన్న సహజ నైపుణ్యాన్ని వెలికి తీసి వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పిస్తున్న నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# క్రీడాకారులకు బహుమతులు పంపిణీ

**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో గ్రామీణ క్రీడోత్సవాలు గత మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. సోమవారం గుండాల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన క్రీడోత్సవాల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ పాఠశాల పూర్వ విద్యార్థి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈ క్రీడోత్సవాలు దోహద పడతాయని అన్నారు. టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు మార్చ్ ఫాస్ట్ కల్చరల్ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరికి బహుమతి అందజేశారు. కాబట్టి వాలీబాల్ సీనియర్ జూనియర్ ఆటల్లో పాల్గొన్న విద్యార్థులకు నగదు బహుమతుల తో పాటు నగదు అందజేశారు. కబడ్డీ సెంటాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మోత్కూర్ ప్రథమ బహుమతి, కబడ్డీ రెండవ బహుమతి మోడల్ స్కూల్ గుండాల, వాలీబాల్ సుద్దాల ప్రథమ బహుమతి, బ్రాహ్మణపల్లి ద్వితీయ బహుమతి గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం మాజీ ఎంపీపీ ద్వాప కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రాంరెడ్డి, మండల వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందరర్ రెడ్డి, గుండాల ఎస్సై యాకన్న, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి షర్ఫుద్దీన్, పెద్దపడిశాల ఎంపిటిసి కోరణ నరేష్, ఈరోజు ఇమ్మడి దశరథ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, పీడీలు నర్సిరెడ్డి అమర్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

## –రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 19 (క్విక్ టుడే) :** నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26న 9 గంటలకు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టాస్క్, తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్ ను సోమవారం బంజరాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో ఆయన విడుదల చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండలో ప్రతీ యువతీ, యువకుడికి ఉద్యోగ ఉపాధి కలిగించేలా కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం ప్రతీరోజు వివిధ సంస్థలతో సమావేశాలు జరుపుతూ.. నిజమైన సంస్థల్ని గుర్తిస్తున్నామని, వాటిలో ఉన్న ఉద్యోగ ఖాళీలను గుర్తించి జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏర్పాటు చేయబోయే నల్గొండ స్కిల్ సెంటర్ ద్వారా ఒక్కో సెషన్ లో పదివేల మందికి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ కల్పన చేస్తామని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి,టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, సిఎఫ్ఎమ్సీ సీఈఓ సత్యనారాయణ, ప్లేస్ మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మాపూర్ లో శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన

## – ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామంలో శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలన్నారు. చిన్న లక్ష్మాపూర్ గ్రామ ప్రజలు, తెలంగాణ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఉండాలని శివయ్యను కోరుకున్నారు.

# యువత జాతీయ భావజాలం పెంపొందించుకోవాలి

## -రాష్ట్రీయ శ్రీరామ్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జల్లెల గోవర్ధన్ యాదవ్



**నల్లగొండ, ఫిబ్రవరి 19 (క్విక్ టుడే) :** రాష్ట్రీయ శ్రీరాంసేన ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నల్గొండ పట్టణంలో గల శివాజీ నగర్ సెంటర్ లో శివాజీ విగ్రహనికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ శ్రీరామసేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జల్లెల గోవర్ధన్ యాదవ్ పాల్గొన్ని మాట్లాడారు. భారతదేశంలో ఉన్నటువంటి యువత పెడదారి పడుతున్న సందర్భంలో శివాజీ మహారాజు లాంటి వారి చరిత్రని చదవాలని, భారత రామాయణ, భాగవతాలను చదివి ధర్మం పట్ల దేశం పట్ల తల్లిదండ్రుల పట్ల గౌరవించే విధంగా తయారు కావాలన్నారు. దేశాన్ని ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందని, జాతీయ భావాన్ని అలవరుచుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొత్త లింగస్వామి, లింగస్వామి, చింత హరి ప్రసాద్, కొత్త రాములు, స్వామి, శంకర్ చారి, హిందూ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.


# పార్లమెంట్ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్

## - జిల్లా కలెక్టర్ లతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ సమావేశం




**మేడ్చల్ కలెక్టరేట్, క్విక్ టుడే :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ బిఎల్వో లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఫార్మ్ లను పూర్తి చేయాలన్నారు. 18–19 ఏళ్ల ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని అన్నారు. ప్రతి వారం పొలిటికల్ పార్టీ సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలోని డూప్లికేట్ ఓటర్లను తొలగించాలన్నారు. ప్రతి రోజు ఓటర్ల జాబితాపై రిపోర్ట్ పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలి



**మేడ్చల్ కలెక్టరేట్, క్విక్ టుడే :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరిత గతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్%--%మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 184 ఆర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

## -మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ కలెక్టరేట్, క్విక్ టుడే :** చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.. మార్చి 3వ తేదీన బూత్ స్థాయి లో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. మార్చి 3 నుండి 6



వ తేదీ వరకు 0–5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న ఇంటి ఇంటికీ వెళ్లి ఆశావర్కర్లు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హై రిస్క్ ప్రాంతాలైన మురికివాడలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలాలలో నివసిస్తున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పోలియో బూతులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. చిన్నారులకు పోలియో వ్యాధి సోకకుండా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ప్రసార మాధ్యమాల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. విద్యాశాఖ అధికారులు విద్యార్థులతో పోలియో మీద ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని మున్సిపల్ కమిషనర్ ల సహాయంతో పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మసీదు, దేవాలయాలలో, సినిమా థియేటర్లలో, రైల్వేస్టేషన్లలో, పోలియో చుక్కల గురించి అనౌన్స్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి రఘునాథ స్వామి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సరస్వతి, శిశు సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, వైద్యాధికారులు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల పక్షాన పోరాటం చేయాలి

## -ఎస్సీ, ఎస్టీ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 19 (క్విక్ టుడే) :**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేద పేద విద్యార్థుల పక్షాన పోరాటం చేయాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కార్యాలయం నందు విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి కల్పన మరియు సత్వర న్యాయ హక్కుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కోసం విద్యార్థుల గురించి పోరాటం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా సభ్యులని నియమించడం జరిగి ఒది. ఈ నియమించిన వారిలోజిల్లా కోఆర్డినేటర్ గా చింతపల్లి నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్య క్షులుగా రమావత్ గోపి నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పెరిక చిట్టి హరి ప్రసాద్, నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షులుగా పగడాల శివతేజ, మహిళా విభాగం కన్వీనర్ గా దివి యాదవని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, నల్గొండ జిల్లా కన్వీనర్ అల్లంపెల్లి కొండన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి సునీల్ కుమార్, గౌరవ సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శిక్షణ జీవితంలో గొప్ప అవకాశం

### శిక్షణకు వెళ్లబోయే నూతన కానిస్టేబుళ్లు క్రమశిక్షణను అలవరచుకోవాలి
### సెలెక్టెడ్ అభ్యర్థులకు రాచకొండ రాచకొండ సీపీ తరుణ్ జోషి దిశా నిర్దేశం



**హైదరాబాద్, క్విక్ టుడే :**

పోలీసు శిక్షణ యొక్క అసలు ఉద్దేశం ఎంపికయిన అభ్యర్థులకు క్రమశిక్షణ నేర్పి పోలీసు శాఖలో చేరిన తర్వాత సమర్థవంతంగా పని చేసేలా తీర్చిదిద్దడమేనని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ పేర్కొన్నారు. సోమవారం అంబర్ పేట హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికై త్వరలో శిక్షణకు వెళ్లనున్న సెలెక్టెడ్ కానిస్టేబుల్ అభ్యర్థులకు కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. వారిని ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ.. పోలీసు కానిస్టేబుల్ శిక్షణకు వెళ్ళడం అనేది జీవితంలో ఒక చక్కటి నూతన దశ అన్నారు. శిక్షణలో భాగంగా వివిధ ప్రాంతాల శిక్షణా కేంద్రాలకు వెళ్ళే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ శిక్షణ సమయంలో నేర్పించే అంశాలను క్రమశిక్షణతో, అంకిత భావంతో నేర్చుకోవాలని హితబోధ చేశారు. శిక్షణ కేంద్రంలో తొమ్మిది నెలల కాలంలో నేర్చుకోబోయే అంశాలు శిక్షణ అనంతరం ఉద్యోగంలో చేరిన తర్వాత తమ విద్యుక్త బాధ్యతల నిర్వహణలో ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. శిక్షణ కేంద్రంలో పరిచయం అయ్యే కొంతమంది కొత్త మిత్రులతో కలిసి శిక్షణ అనంతరం ఒకే చోట పని చేసే అవకాశం ఉందన్నారు. కాబట్టి శిక్షణ కేంద్రం అభ్యర్థులకు కొత్త మిత్రులను కూడా అందిస్తుందని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో శ్రద్ధతో, అంకితభావంతో అంశాలను నేర్చుకోవాలని, క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలీసు శాఖలో చేరి ప్రజలకి సేవ చేయాలనే ఉన్నత లక్ష్యంతో ఎంతో మంది యువతీ యువకులు అహోరాత్రులు శ్రమించి, ఎంతో కఠిన శ్రమతో శారీరక దారుఢ్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం ద్వారా తమ కలను సాకారం చేసుకున్నారని అన్నారు. అటువంటి ఉన్నత ఉద్యోగంలో అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పోలీసు ఉద్యోగం ద్వారా సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు సత్వర న్యాయం అందించే గొప్ప అవకాశం లభిస్తుందన్నారు. శిక్షణ కేంద్రంలో తమ ప్రతిభా పాటవాల ద్వారా, తమ యొక్క మంచి ప్రవర్తన మరియు క్రమశిక్షణ ద్వారా రాచకొండ పోలీస్ కమిషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ అడిషనల్ డీసీపీ శ్యాంసుందర్, ఏసీపీలు నరేందర్ గౌడ్, ఇమ్మాన్యయేల్, సీఏఓ పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక సీఎంకు హైకోర్టు జరిమానా..!
# స్టే విధించిన సుప్రీంకోర్టు

**కర్ణాటక:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టులో ఊరట కలిగింది. 2022లో నిరసనకు సంబంధించిన కేసులో సీఎం సిద్ధరామయ్యతో పాటు మంత్రులు, కాంగ్రెస్ నేతలపై చర్యలకు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. సీఎం సిద్ధ రామయ్యతో పాటు రాష్ట్ర కేబినెట్ మంత్రులు ఎంబీ పాటిల్, రామలింగారెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రణదీప్ సింగ్ సూర్జేవాలాకు ఇటీవల కర్ణాటక హైకోర్టు రూ.10వేల జరిమానా విధించిన విషయం తెలిసిందే. అలాగే, నేతలు ప్రజాప్రతినిధుల కోర్టులో హాజరుకావాలని ఆదేశించింది.మార్చి 6న సీఎం సిద్ధరామయ్య, 7న రవాణామంత్రి రామలింగారెడ్డి, 11న రణదీప్ సూర్జేవాలా, 15న మంత్రి ఎంబీ పాటిల్ కోర్టులో హాజరుకావాలని తెలిపింది. అయితే, బెలగావికి చెందిన కాంట్రాక్టర్ సంతోష్ పాటిల్ ఉడిపిలోని ఓ హెూటల్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. అయితే, కాంట్రాక్టు పనులు చేయగా.. బిల్లులు చెల్లించేందుకు మంత్రి ఈశ్వరప్ప కమీషన్ డిమాండ్ చేశారని మృతుడు సంతోష్ పాటిల్ ఆరోపించాడు.ఆ తర్వాత ఈశ్వరప్ప ఆరోపణలను ఖండించడంతో పాటు పరువు నష్టం కేసు పెట్టారు. కాంట్రాక్టర్ ఆత్మహత్య కేసులో కేఎస్ ఈశ్వరప్పను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు 2022 ఏప్రిల్‌లో ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య సహా కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు. అప్పటి సీఎం బసవరాజ్ బొమ్మై ఇంటిని ఘెరావ్ చేసేందుకు మార్చ్ నిర్వహించారు. నిరసన నేపథ్యంలో భారీగా రోడ్లను బ్లాక్ చేయాల్సి వచ్చింది.



పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. దీనిపై కాంగ్రెస్ నేతలపై కేసు నమోదైంది.

# ఇంటిపై 'జై శ్రీ రామ్'
# జెండా తొలగించిన కమల్ నాథ్

**న్యూఢిల్లీ:** మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్ నాథ్ కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరుతున్నట్లు గత మూడు రోజులుగా ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే ఢిల్లీలోని కమల్ నాథ్ ఇంటిపై శనివారం కనిపించిన 'జై శ్రీరామ్' జెండాను సోమవారం తొలగించారు. అలాగే ఆయన బీజేపీలో చేరడం లేదని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ పదవి నుంచి కమల్ నాథ్‌ను తొలగించడంపై ఆయన కలత చెందారు. ఈ నేపథ్యంలో ఆయన బీజేపీలో చేరుతారని ప్రచారం జరిగింది. శనివారం కమల్ నాథ్ ఢిల్లీకి రావడంతో బీజేపీ నేతలను కలుస్తారన్న ఊహాగానాలు వచ్చాయి. ఆయన కుమారుడు, మధ్యప్రదేశ్‌లో ఏకైక కాంగ్రెస్ ఎంపీ నకుల్ నాథ్ తన సోషల్ మీడియా బయో నుంచి కాంగ్రెస్ పార్టీ పేరును తొలగించడంతో ఈ వదంతులు తారాస్థాయికి చేరాయి.కాగా, కమల్ నాథ్ కాంగ్రెస్ పార్టీని వీడటం లేదని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. కమల్ నాథ్ బీజేపీలో చేరడం లేదని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితు పట్వారీ ఆదివారం తెలిపారు. తాను ఆయనతో మాట్లాడినట్లు చెప్పారు. అలాగే కమల్ నాథ్‌కు కాంగ్రెస్ పార్టీతో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మధ్యప్రదేశ్‌లోని చింద్వారా నియోజకవర్గంలో ఆయన కోసం ప్రచారం చేసినప్పుడు తన మూడవ కొడుకుగా పిలిచారని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. అలాగే ఆయన తొమ్మిది సార్లు ఎంపీగా, సీఎంగా ప్రాతినిధ్యం వహించినట్లు వెల్లడించింది.



# టిక్‌టాక్‌పై అమెరికా రిపబ్లికన్
# అభ్యర్థి నిక్కీ హేలి కీలక వ్యాఖ్యలు..!

**న్యూఢిల్లీ:**చైనాకు చెందిన యాప్ టిక్‌టాక్‌పై అమెరికా రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి నిక్కీ హేలి కీలక వ్యాఖ్యలు చేశారు. టిక్ టాక్ యాప్ ప్రమాదకమైందిగా అభివర్ణించారు. భారత్, నేపాల్ తదితర దేశాలు ఈ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను నిషేధించిన విషయం తెలిసిందే. ఆ యాప్‌ను బ్యాన్ చేసే చివరి దేశం అమెరికానే కాబోదన్నారు. నిక్కీ హేలి భారతీయ అమెరికన్ కాగా.. ఐక్యరాజ్యసమితిలో యూఎస్ రాయబారిగా సేవలందించారు.




ఫాక్స్ న్యూస్ టౌన్ హాల్‌లో మాట్లాడుతూ 'చైనా వాటన్నింటిని నియంత్రిస్తోందని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. యాప్ మిమ్మల్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవాలంటే.. మా ఫోన్‌లో ఆ యాప్ ఉందని ఊహించుకోండి. చైనా మీ ఆర్థిక పరిస్థితిని చూడగదు. మీ కాంటాక్టులను సైతం చూడ గలుగుతారు. మీరు ఏం క్లిక్ చేశారు. దానిపై ఎందుకు క్లిక్ చేశారు. అది మిమ్మల్ని ఎలా ప్రభావం చేస్తుందో చూస్తారు.

## స్కూల్‌లో అల్లరికి శిక్షగా కుమారుడ్ని రోడ్డుపై నడిపించిన మహిళ..
## ఆపై చిన్నారి మీదుగా కారును దూకించింది




**వాషింగ్టన్:** ఒక మహిళ దారుణానికి పాల్పడింది. స్కూల్‌లో అల్లరిపై ఫిర్యాదు రావడంతో శిక్షగా కుమారుడ్ని బలవంతంగా రోడ్డుపై నడిపించింది. అంతేగాక ఆ చిన్నారిపై నుంచి కారును దూకించింది. అదృష్టవశాత్తు ఆ బాలుడు గాయాలతో బయటపడ్డాడు. అమెరికాలోని అలబామాలో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 9న 27 ఏళ్ల సారాయ్ రాచెల్ జేమ్స్ తన ఏడేళ్ల కుమారుడ్ని ఇంటికి తెచ్చేందుకు కారులో స్కూల్‌కు వెళ్లింది. అయితే ఆ బాలుడి పవర్తనపై స్కూల్ ప్రిన్సిపాల్ ఫిర్యాదు చేశాడు. దీంతో కుమారుడ్ని శిక్షించాలని అతడి తల్లి భావించింది. అర కిలోమీటరు దూరంపైగా ఇల్లు ఉండగా కారు ఉంచి అతడ్ని బలవంతంగా దించివేసింది. ఇంటి వరకు నడిచి లేదా పరుగెత్తి రావాలని ఆదేశించింది.కాగా, రోడ్డు పక్కగా పరుగెత్తిన ఆ బాలుడు కారు నెమ్మెదిగా వెళ్లడంతో వెనుక డోర్ తీసి ఎక్కేందుకు ప్రయత్నించాడు. పట్టించుకోని తల్లి ఉన్నట్టుండి కారు వేగం పెంచింది. దీంతో ఆ బాలుడు కారు వెనుక చక్రాల కింద పడ్డాడు. అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు.మరోవైపు ఈ విషయం తెలిసిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన బాలుడికి చికిత్స అందించారు. అనంతరం సంరక్షణ కేంద్రానికి తరలించారు. దేవుడి దయ వల్ల ఆ బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడని పోలీసులు తెలిపారు. బాలుడి తల్లితోపాటు ఆ కారులో ఉన్న 53 ఏళ్ల మరో మహిళను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత బెయిల్‌పై వారిని విడుదల చేశారు. పిల్లల సంరక్షణ చట్టాలకు సంబంధించిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఖమ్మం మార్కెట్‌కు పోటెత్తిన మిర్చి..
# క్వింటాల్ ధర ఎంతంటే ?

**ఖమ్మం :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మిర్చి బస్తాలు పోటెత్తాయి. ఆదివారం సెలవు దినం కావడం.. సోమవారం మార్కెట్‌లో క్రయవి క్రయాలు ప్రారంభం కావడంతో జిల్లా రైతుల తోపాటు పొరుగు జిల్లాలు, ఏపీ రాష్ట్రం నుంచి దాదాపు లక్ష బస్తాలను విక్రయానికి తరలించడంతో యార్డు పూర్తిగా నిండిపోయింది. తెల్లవారే సరికి త్రీటౌన్ ప్రాంతంలో ఎక్కడ చూసినా మిర్చి బస్తాల వాహనాలు దర్శనమిచ్చాయి.జాతీయ మార్కెట్లో మంచి ధర పలుకుతుండడంతో స్థానిక వ్యాపారులు పోటీపడి పంట కొనుగోలు చేశారు. జెండా పాటలో మిర్చి పంట గరిష్ఠ ధర క్వింటాల్‌కు రూ.20,850 పలికింది. మధ్య రకం క్వింటాల్ రూ.19 వేలు, కనిష్ఠ ధర రూ.14 వేలు పలికింది. తాలు రకం పంటకు క్వింటాల్ రూ.12 వేల గరిష్ఠ ధరతో వ్యాపారులు పంటను కొనుగోలు చేశారు. సాయంత్రం వరకు వ్యాపారులు మిర్చి కొనుగోలు చేసినప్పటికీ మిర్చి కాంటాలు, తోలకాల ప్రక్రియ పూర్తి కాలేదు..



# హీటెక్కిన కేరళ.. 6 జిల్లాలకు ఎల్లో అలర్ట్




**తిరువనంతపురం:** కేరళ ఎండలు దంచి కొడుతున్నాయి. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అకస్మాత్తుగా పెరిగాయి. దీంతో ఆ రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆరు జిల్లాలకు ఐఎండీ వార్నింగ్ ఇచ్చింది. ఎర్నాకుళం, త్రిసూర్, కన్నూరు, అలప్పుజా, కొట్టాయం, కోజికోడ్ జిల్లాల్లో సోమ, మంగళ వారాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాను న్నట్లు ఐఎండీ వెల్లడించింది. అలర్ట్ ప్రకారం ఎర్నాకుళం, త్రిసూర్, కన్నూరు జిల్లాల్లో అత్య ధికంగా 37 డిగ్రీల టెంపరేచర్ నమోదు కానున్నది. ఇక అలప్పుజా, కొట్టాయం, కోజికోడ్ జిల్లాల్లో 36 డిగ్రీలు నమోదు కానున్నట్లు ఐఎండీ తెలిపింది. సాధారణ స్థాయి కన్నా.. సు మారు 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు ఆ జిల్లాల్లో నమోదు కానున్నట్లు ఐఎండీ తన అలర్ట్‌లో పేర్కొన్నది. నిజానికి మార్చి నుంచి జూన్ మధ్య కాలంలో కేరళలో అధిక ఉష్ణోగ్రతలే ఉం టాయి. కానీ ఈసారి ఫిబ్రవరిలోనే వెదర్ వేడెక్కినట్లు తెలుస్తోంది. వడదెబ్బ నుంచి రక్షణ పొం దేందుకు ప్రజలు తగిన చర్యలు తీసుకోవాలని కేరళ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ పేర్కొన్నది.

# అప్పటి వరకు బస్సుల కొరత తప్పదు
# : మంత్రి పొన్నం ప్రభాకర్



**రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం బోయినపల్లి మండల కేంద్రంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రానున్న రోజుల్లో డబల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తామన్నారు. ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు.గాంధీజీ, ఛత్రపతి శివాజీల ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆరు వేల బస్సు లు కేటాయించామని పేర్కొన్నారు. అందుకే గ్రామాల్లో ఈ నెల 25 వరకు బస్సుల కొరత ఉంటుందని తెలిపారు. నేను ఎంపీగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి నేటికీ కని పిస్తుందని చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

# ఎన్నికల డ్యూటీకి వెళ్లకండి..
## టీచర్లకు చెప్పిన రాజ్‌థాకరే



**ముంబై:** ఎన్నికల విధులను టీచర్లు బహిష్కరించాలని మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన చీఫ్ రాజ్ థాకరే తెలిపారు. విద్యార్థులపై ప్రభావం పడనున్న నేపథ్యంలో టీచర్లు ఎలక్షన్ డ్యూటీ వదులుకోవాలన్నారు. శారదాశ్రం స్కూల్‌కు చెందిన టీచర్ల బృందాన్ని ఆయన కలుసుకున్నారు. ఆ తర్వాత రిపోర్టర్లతో మాట్లాడుతూ..పోల్ డ్యూటీకి రావాలన్న ఎన్నికల సంఘం ఆదేశాలను ఆయన గుర్తు చేశారు. టీచింగ్‌ను పణంగా పెట్టి ఎన్నికల విధులకు వెళ్లాల్సిన అవసరం లేదని, టీచర్లు అలా డ్యూటీకి వెళ్తే, ఆ సమయంలో ఎవరు పిల్లలకు చదువు చెబుతారని ఆయన ప్రశ్నించారు. మొదటిసారి ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించడం లేదని, ఆ సంస్థ ఎందుకు స్వంత వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం లేదన్నారు.

# బస్సు డ్రైవర్‌కు బీపీ డౌన్..

## బోల్తా పడ్డ టీఎస్ఆర్టీసీ బస్సు



**కాకినాడ :** కాకినాడ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. టీఎస్ఆర్టీసీకి చెందిన బస్సు.. విశాఖపట్నం నుంచి భద్రాచలం వెళ్తుండగా కత్తిపూడి హైవేపై బోల్తా పడింది. డ్రైవర్ భాస్కర్ రావుకు బీపీ డౌన్ కావడంతో బస్సుపై ఆయన నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి, బోల్తా పడింది.ప్రమాద సమయంలో బస్సులో 21 మంది ప్రయాణికులు ఉన్నారు. స్వల్ప గాయాలతో ప్రయాణికులు బయటపడ్డారు. అం బులెన్స్‌లో డ్రైవర్‌తో పాటు గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు పోలీసులు. అన్నవరం ఎస్ఐ కిశోర్ ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి ప్రాణ నష్టం జంగకపోవడంతో పోలీసులు, ఆర్టీసీ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. కేవలం బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయి.

# 2024లో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌లు ఇవే..

## ర్యాంకింగ్స్‌లో పడిపోయిన భారత్ స్థానం



**హైదరాబాద్ :**ప్రపంచంలోనే 2024కి గానూ అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్ కలిగిఉన్న దేశాల జాబితాను హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ అనే సంస్థ విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ డేటా ఆధారంగా 199 దేశాల పాస్‌పోర్ట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో భారత్ గతేడాది కంటే ఒక స్థానం దిగజారడం గమనార్హం గతేడాది ఈ ర్యాంకింగ్స్‌లో మన దేశం 84వ స్థానంలో ఉండగా.. ఈ ఏడాది ఒకస్థానం దిగజారి 85కి పడిపోయింది. మన దేశ పాస్‌పోర్ట్ ఉన్న వారు 62 దేశాల్లో వీసా లేకుండానే పర్యటించొచ్చు. ఇక ఈ జాబితాలో ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్ , సింగపూర్, స్పెయిన్ దేశాలు సంయుక్తంగా మొదటి స్థానంలో నిలిచాయి. ఆ దేశాల పాస్‌పోర్టులు ఉంటే 194 దేశాల్లో వీసా లేకుండానే పర్యటించవచ్చు. ఈ జాబితాలో పొరుగుదేశం పాకిస్థాన్ గతేడాదిలానే 106వ స్థానంలో కొనసాగుతోంది. బంగ్లాదేశ్ 101వ స్థానం నుంచి 102వ స్థానానికి దిగజారింది. ప్రముఖ పర్యాటక దేశం మాల్దీవ్స్ కూడా బలమైన పాస్‌పోర్ట్‌తో 58వ స్థానంలో కొనసాగుతోంది. మాల్దీవుల పాస్‌పోర్ట్ ఉన్న వాళ్లు 96 దేశాలకు వీసా లేకుండానే ప్రయాణం సాగించొచ్చు.

## అంగన్‌వాడీల వేతనాలు ఒకటో తారీఖున చెల్లించండి

# : ఆడెపు వరలక్ష్మి



**హైదరాబాద్ :** సకాలలంలో వేతనాలుపడక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, అంగన్‌వాడీలకు సకాలంలో జీతాలు చెల్లించాలని (మినీ) అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి అన్నారు. ఈ మేరకు సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీని కలిసి వినతి పత్రం అందజేశారు. గత రెండు నెలలుగా గౌరవ వేతనాలు పడక అంగన్‌వాడీ టీచర్లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ప్రతి నెల ఒకటో తేదీనే గౌరవ వేతనం, ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్నట్లుగా అదే రోజు చెల్లించాలని వారు కమిషనర్‌ను కోరారు. కాగా, బడ్జెట్ కారణంగా వేతనాలు ఆలస్యం అయిందని ఈ వారం రోజుల్లో వేతనాలు అందరికి వేస్తామని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు కోయేటి రేణుక, బానోత్ లత, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ పీఈసెట్-2024 షెడ్యూల్ విడుదల..

## మార్చి 14 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్ :** టీఎస్ పీఈసెట్-2024 షెడూ్యల్‌ను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎస్ మల్లేష్ కలిసి విడుదల చేశారు. మార్చి 12వ తేదీన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.మార్చి 14 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు.




# ఆరోగ్యశాఖకు లంచాల రోగం.. ప్రతి పనికీ డబ్బు జబ్బు!



**హైదరాబాద్ :** వైద్యారోగ్యశాఖను లంచాల రోగం వేధిస్తున్నది. ప్రతి పనికీ అన్ని స్థాయిల్లో డబ్బు జబ్బు పెరిగిపోయింది. ప్రతి వ్యవహారంలో లంచం ఇవ్వనిదే ఫైల్ కదలని దుస్థితి తలెత్తింది. నల్లగొండ జిల్లాలో దవాఖాన సూపరింటెండెంట్ ఏకంగా రూ.3 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కడం అందులో భాగమే. దీనికితోడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ ఆడియో మరింత సంచలనంగా మారింది. ఏకంగా ఉన్నతాధికారికే డిప్యూటేషన్ కోసం లంచం ఇచ్చానని, రిలీవింగ్ ఆర్డర్‌కే వేలకు వేలు ముట్టజెప్పాల్సి వస్తున్నదని ఆ ఆడియోలో ఉన్నది. ఈ నేపథ్యంలో వైద్యారోగ్య శాఖపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దృష్టిసారించినట్టు తెలిసింది. నల్లగొండ ఘటన తర్వాత ఏసీబీకి ఫిర్యాదులు వెల్లువెత్తాయని తెలిసింది. ముఖ్యంగా హైదరాబాద్ కోఠిలోని ప్రధాన కార్యాలయ అధికారులపై ఫిర్యాదులు అందినట్టు సమా చారం. డీఎంహెచ్‌వోలు, మెడికల్ కాలేజీలకు అనుసంధానంగా ఉన్న సూపరింటెండెంట్లపై ఏసీబీ ఫోకస్ పెట్టినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

# రిటర్నింగ్ ఆఫీసర్‌పై చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ సీరియస్



**న్యూఢిల్లీ:** చండీఘడ్ మేయర్ ఎన్నిక సమయంలో బ్యాలెట్ పేపర్లపై రిటర్నింగ్ ఆఫీసర్ అనిల్ మాషి టిక్కు మార్కులు పెట్టిన అంశం వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆ కేసును ఇవాళ సుప్రీంకోర్టు విచారించింది. ఆ సమయంలో చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాలెట్ పేపర్లను లెక్కించాల్సిన సమయంలో.. వాటికిపై %ఇ% మార్క్ టిక్కులు ఎందుకు పెట్టినట్లు రిటర్నింగ్ ఆఫీసర్‌ను చీఫ్ జస్టిస్ అడిగారు. ఒకవేళ కోర్టుకు ఏదైనా అబద్ధం చెప్పాలని రిటర్నింగ్ ఆఫీసర్ ప్రయత్నిస్తే ఆయన్ను కూడా విచారించనున్నట్లు సీజే వార్నింగ్ ఇచ్చారు. కెమెరా వైపు చూస్తూ ఎందుకు టిక్కు మార్కులు పెట్టావని సీజే ప్రశ్నించారు.

కోర్టు విచారణకు హాజరైన అనిల్ మాషి.. సీజే ప్రశ్నలకు బదులిస్తూ.. దెబ్బతిన్న బ్యాలెట్ పేపర్లకు మార్కింగ్ చేస్తున్నట్లు చెప్పారు. ఆ సమయంలోనే కౌంటింగ్ ప్రాంతంలో ఉన్న సీసీటీవీ కెమెరాను చూసినట్లు తెలిపారు. మొత్తం 8 బ్యాలెట్ పేపర్లపై మార్కింగ్ చేసినట్లు చెప్పారు. అయితే వాటిని వేరు చేయాలన్న ఉద్దేశంతో అలా చేసినట్లు తెలిపారు. కానీ రిటర్నింగ్ ఆఫీసర్ ఇచ్చిన సమాధానంతో సీజే సంతృప్తి చెందలేదు. బ్యాలెట్ పేపర్లను లెక్కించాలి, కానీ టిక్కులు పెట్టడం దేనికి, ఏ రూల్ ప్రకారం అలా చేశారని, ఆర్ఓను ప్రాసిక్యూట్ చేయాలని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి వాటిని చోటు లేదని సీజే అన్నారు.చండీఘడ్ మేయర్ ఎన్నికపై స్టే ఇవ్వాలని కోరుతూ ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ కుమార్ దాఖలు చేసిన పిటీషన్‌పై ఇవాళ సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఆ కేసును విచారించింది. ఆ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి మేయర్‌గా ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే మేయర్‌గా ఎన్నికైన వ్యక్తి ఆదివారం తన పదవికి రాజీనామా చేశారు. మరో వైపు ముగ్గురు ఆప్ కౌన్సిలర్లు బీజేపీలో చేరారు.హార్స్ ట్రేడింగ్ జరుగుతున్న అంశంపై సీజేఐ డీవై చంద్రచూడ్ ఆందోళన వ్యక్తం చేశారు. అభ్యర్థులు పార్టీలు మారడం కలిచివేస్తోందన్నారు.

# నేను ఎక్కడికీ వెళ్లడం లేదు.. పార్టీ మార్పుపై స్పందించిన కమల్ నాథ్




**మధ్యప్రదేశ్ :** మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు గత మూడు రోజులుగా జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఆయన త్వరలో బీజేపీలో చేరబోతున్నారంటూ ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, పార్టీ మార్పుపై కమల్‌నాథ్ తాజాగా స్పందించారు. తాను కమలం పార్టీలో చేరడం లేదని, హస్తం పార్టీలోనే కొనసాగుతానని సోమవారం స్పష్టం చేశారు. న్యూఢిల్లీలోని నివాసంలో తన మద్దతుదారులతో జరిగిన సమావేశంలో పార్టీ మార్పుపై క్లారిటీ ఇచ్చారు.కాగా, కమల్ నాథ్ కాంగ్రెస్ పార్టీని వీడటం లేదని ఆ పార్టీ నేతలు ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. కమల్ నాథ్ బీజేపీలో చేరడం లేదని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితు పట్వారీ ఆదివారం తెలిపారు. తాను ఆయనతో మాట్లాడినట్లు చెప్పారు. అలాగే కమల్ నాథ్‌కు కాంగ్రెస్ పార్టీతో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేశారు. గాంధీ కుటుంబంతో కమల్ నాథ్‌కు ఉన్న అనుబంధం తిరుగులేనిదని, ఆయన కాంగ్రెస్ భావజాలంతో జీవించారని, చివరి వరకు కాంగ్రెస్‌తోనే ఉంటారని జితూ పట్వారీ అన్నారు.కాగా, గత కొన్ని రోజులుగా హస్తం పార్టీపై కమల్‌నాథ్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. కమల్‌నాథ్ చింధ్వారా స్థానం నుంచి తొమ్మిది సార్లు ఎంపీగా చేశారు. ప్రస్తుతం అదే చింధ్వారా ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర ఓటమితో కాంగ్రెస్ అధిష్ఠానం ఆయన్ను పీసీసీ అధ్యక్ష పదవి నుంచి తప్పించింది. పీసీసీ అధ్యక్షుడిగా తొలగించిన విధానంపై కమల్‌నాథ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కుమారుడితో కలిసి ఆయన హస్తం పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారని, త్వరలోనే బీజేపీలో చేరబోతున్నారంటూ ప్రచారం జరిగింది.

# శివాజీ స్ఫూర్తితో రైతు వ్యతిరేక మోదీపై తిరుగుబాటు చేద్దాం


## : సీపీఐ నారాయణ

**హైదరాబాద్ :** రైతు నేస్తంగా ఉంటూ ఛత్రపతి శివాజీ మహారాజ్ పాలనా కొనసాగించారని, నేడు ప్రధాని మోదీ రైతు శత్రువుగా మరి దుర్మార్గపు పాలనా కొనసాగిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ ఆరోపి ంచా రు.హిమా యత్ నగర్‌లోని మగ్ధుం భవన్‌లో సోమవారం ఛత్ర౯పతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలను నిర్వహి ంచారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వ ర్యంలో చారిత్రక ఛత్రపతి ఛాయాచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ముందుగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నారాయణ, వీఎస్ బోస్, బాల నరసింహ, ఎస్ ఛాయాదేవి, స్టాలిన్, బీ వెంకటేశం, నేదునూరి జ్యోతి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. నాలుగు వందల సంవత్సరాల క్రితం రైతుల సంక్షేమం, వారి ప్రయోజనాల కోసం ఛత్రపతి శివాజీ అనేక సంస్కరణలు తన పరిపాలనలో తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. తన రాజ్యంలోని రైతులను నేరుగా పిలిపించి వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. భూస్వామ్య వ్యవస్థను తొలగించి నూతన రెవెన్యూ వ్యవస్థను నెలకొల్పడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంట దిగుబడి ఆధారంగా ఆ పంట యొక్క విస్తీర్ణాన్ని కొలిచి, ఆ తర్వాత మాత్రమే పన్నులు వసూలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు.నేడు అధికారంలో కొనసాగుతున్న మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని నారాయణ ధ్వజమెత్తారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తానని పార్లమెంటులో ప్రగల్బాలు పలికిన మోదీ అనంతరం హామీలు నెరవేర్చకుండా రైతులను మోసం చేసాడని మండిపడ్డారు. రైతులు తిరిగి తమ హక్కులను సాధించుకోవడానికి చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. కానీ రాజధానికి బయలుదేరిన రైతులను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. పోలీసు సైన్యం పహారాల మధ్య ఢిల్లీ బోర్డర్లను ప్రభుత్వం దిగ్బందించడం సిగ్గుచేటన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ చర్యలన్నింటినీ ప్రతిఘటిస్తూ ముందుకు వస్తున్న రైతులపై రబ్బర్ బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రోన్ల సహాయంలో పిల్లేట్లను వదులుతూ, లాఠీచార్జి చేస్తూ రైతులను గాయప రుస్తున్నాని మండిపడ్డారు. ప్రజలకు అన్నం పెడుతున్న రైతాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైన, ప్రజాస్వామిక వాదులపైన ఉన్నదని నారాయణ తెలిపారు.



# కార్డియాక్ అరెస్ట్ ముప్పు తప్పాలంటే వీటిని పాటిస్తే మేలు..!

**హైదరాబాద్ :** ప్రపంచవ్యాప్తంగా హృద్రోగాలు పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. గుండె జబ్బులు లేనివారిలోనూ లక్షణాలు బయటపడిన గంటలోపే సడన్ కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు పోతున్న ఘటనలు పెరుగుతున్నాయి. అప్పటిదాకా ఆరోగ్యంగా కనిపించిన వారు క్షణాల్లోనే కుప్పకూలి మృత్యువాతన పడుతుండటం కలకలం రేపుతోంది. గుండె లయ దెబ్బతినడంతో గుండె పనిచేయని పరిస్థితి తలెత్తి కార్డియాక్ అరెస్ట్‌తో మరణిస్తున్న కేసులు వెలుగు చూస్తున్నాయి.యువతలోనూ సడన్ కార్డియాక్ అరెస్ట్ కేసులు పెరుగుతున్నాయి. ఎంతో భవిష్యత్ ఉన్న యువ హృదయాలు తల్లడిల్లుతున్నాయి. గుండె లయ తప్పడంతో శ్వాస ఆగిపోవడంతో సడన్ కార్డియాక్ అరెస్ట్ ఘటనలు నమోదవుతున్నాయి. కరోనరీ ఆర్టరీ డిసీజ్ ఉన్న వారిలో 80 శాతం కేసులు వెలుగుచూస్తున్నాయని, యాంజియోగ్రాఫీ చేయిస్తే వీరిలో బ్లాక్స్ పేరుకుపోవడం కనిపిస్తుందని మ్యాక్స్ స్మార్ట్ సూపర్ స్పెషాలిటీ హస్పిటల్ ప్రిన్సిపల్ డైరెక్టర్, కార్డియాలజీ డైరెక్టర్ డాక్టర్ రాజీవ్ అగర్వాల్ పేర్కొన్నారు.యువతలో సడన్ కార్డియాక్ అరెస్ట్ కేసులు పెంగడంతో వీటి ముప్పును, నివారించే చర్యల గురించి అవగాహన పెంచుకోవడం కీలకమని డాక్టర్ అగర్వాల్ చెబుతున్నారు. హృద్రోగ ముప్పునకు కరోనరీ ఆర్టరీ డిసీజ్ ముప్పు కారకాల్లో ప్రధానమైన బీపీని అదుపులో ఉంచుకోవాలి, ధూమపానం మానేయడం, చెప్పుకొచ్చారు.



# వర్క్ మీటింగ్స్‌కు రానున్న ఏఐ అవతార్స్

## : మనుషుల తరహాలో అన్ని పనులనూ చక్కబెట్టేలా కసరత్తు

**న్యూఢిల్లీ:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో పని ప్రదేశాల్లోనూ సమూల మార్పులు చోటుచేసుకుంటు న్నాయి. ఇక ఈ ఏడాది చివరి నాటికి ఉద్యోగుల తరపున ఏఐ అవతార్స్ వర్క్ మీటింగ్స్‌కు హాజర వుతాయని ఓ టెక్ సీఈవో పేర్కొన్నారు. ఈ ఏఐ అవతార్స్ ఉద్యోగుల తరహాలోనే మాట్లాడటం, పనిచేయడం, సమస్యలను చక్కదిద్దడం వంటివి చేస్తాయని ఓట్టర్ సీఈవో సాం లియాంగ్ చెబుతు న్నారు. తాను రోజుకు కనీసం పది సమావేశాలకు హాజరవుతానని, అందుకే ఈ సమస్యకు సాం కేతిక పరిష్కారంతో ముందుకొచ్చానని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి
ఈ దిశగా ప్రో టోటైప్ పనిచేస్తుందని వెల్లడించారు.మనిషి తరహాలో పనిచేసేలా ఏఐ మోడల్స్‌కు డేటాను వాడుతూ శిక్షణ ఇస్తారని చెప్పుకొచ్చారు. అయితే ఏఐ అవతార్స్‌కు రికార్డెడ్ మీటింగ్ నోట్స్, ఎవరినైతే ప్రతి బింబించాలో నిర్ధిష్ట వ్యక్తుల వాయిస్ డేటాపై శిక్షణ ఇవ్వాలని లియాంగ్ పేర్కొన్నారు. దీంతో అవి ఆయా వ్యక్తుల తరహాలో పనిచేస్తాయని, సంభాషణలు జరుపుతాయని వివరించారు. ఇక ఏఐ అవతార్స్‌ను లియాంగ్ కంపెనీ ప్రయోగాత్మకంగా పరీక్షించగా సమావేశంలో తమకు ఎదురైన ప్రశ్నల్లో 90 శాతం ప్రశ్నలకు ఇవి దీటుగా బదులిచ్చాయని వెల్లడైంది.మిగిలిన పది శాతం ప్రశ్న లను మానవ కార్మికుడికి నోట్‌తో పంపాయి. ఈ ప్రశ్నకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలి యడం లేదు..మీరు సాయం చేయగలరా అని ఏఐ అవతార్ కార్మికుడిని ఆ నోట్‌లో కోరిందని లియాంగ్ వివరించారు. ఏఐ అవతార్స్ ఉద్యోగుల సమయాన్ని ఆదా చేయడంతో పాటు ఉత్పా దకత తను కూడా పెంచుతాయని చెప్పారు. ఈ బాట్స్‌ను కస్టమర్ సపోర్ట్, సేల్స్, టీం స్టేటస్ అప్‌డేట్స్ వంటి సమావేశాలకు పంపడం ద్వారా ఉద్యోగులు అదనపు




గంటలను సృజనాత్మక టాస్క్‌పై వెచ్చి ంచడం ద్వారా కంపెనీలు మెరుగైన రాబడి ఆర్జించగలవని లియాంగ్ వివరించారు. అయితే ఏఐ అవతార్స్‌లో ఉద్వేగ నియంత్రణ జోడించడం ద్వారా మరింత ఉత్పాదకత రాబట్టేలా కసరత్తు సాగిస్తున్నామని ఆయన వెల్లడించారు.

# జీవితకాల గరిష్ఠానికి నిఫ్టీ..!

## లాభాల్లో ముగిసిన సూచీలు..!

**న్యూఢిల్లీ:** దేశీయ బెంచ్ మార్క్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ తొలిసారి జీవితకాల గరిష్ఠానికి చేరుకున్నది. దాంతో సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల సంకేతాలు ఉన్నా.. మార్కెట్లు సోమవారం లాభాల్లో మొదలై చివరి వరకు అదే ఊపును కొన సాగించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 72,627.60 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత స్వల్పంగా తగ్గినా.. ఆ తర్వాత తేరుకున్నాయి.ఇంట్రాడేలో 72,308.68 పాయింట్ల కని ష్ఠానికి చేరిన సెనెక్స్.. ఒక దశలో 72,881.93 పాయింట్ల గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 281.52 పాయింట్ల లాభంతో 72,708.16 వద్ద స్థిరపడింది. నిఫ్టీ క్రితం పోలిస్తే లాభాల్లోనే 22,103.45 పాయింట్ల వద్ద ట్రేడింగ్ మొదలైంది. ఒక దశలో 22,021.05 పాయింట్ల కనిష్ఠానికి చేరుకున్న నిఫ్టీ.. ఆ తర్వాత తేరుకొని 22,186.65 పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ హైకి చేరుకున్నది. చివ రకు 81.55 పాయింట్ల లాభంతో 22,122.25 వద్ద ముగిసింది.సోమవారం మార్కెట్‌లో దా దాపు 2,184 షేర్లు పురోగమించగా.. 1,243 షేర్లు పతనమయ్యాయి. 123 షేర్లు మాత్రం మా రలేదు. నిఫ్టీలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఆటో, ఐసీ ఐసీఐ బ్యాంక్, సిప్లా టాప్ గెయినర్లు నిలిచాయి. కోల్ ఇండియా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎల్ అండ్ టీ, విప్రో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ నష్టపోయాయి. సెక్టార్లలో, క్యాపిటల్ గూడ్స్, ఐటీ మెటల్, రియల్టీ నష్టపోగా.. ఆటో, బ్యాంక్, ఎఫ్‌ఎంసీజీ, హెల్త్‌కేర్, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్ 0.3 నుంచి ఒకశాతం వరకు పెరిగాయి.



# సుకన్య సమృద్ధితో లాభాలు ఏమిటి?

## ఏ మేరకు ఇన్వెస్ట్ చేయవచ్చు?

**హైదరాబాద్** :సుకన్య సమృద్ధి స్కీం.. ఆడపిల్లలున్న తల్లిదండ్రులకు ఎంతో కొంత ఈ కేంద్ర ప్రభుత్వ పథకం గురించి అవగాహన ఉండే ఉంటుంది. పన్ను రాయితీ, వడ్డీ, దీర్ఘకాల మదుపు సదుపాయం, స్వల్ప మొత్తాల్లో కూడా పెట్టుబడి వంటివి ఈ పథకంలో ఉన్న ప్రయోజనాలు. తాజాగా ఈ స్కీంకు 8.2 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఇంతకీ ఈ పథకంలోని లాభాలు ఏమి టి? ఏ మేరకు ఇన్వెస్ట్ చేయవచ్చు?సురక్షితమైన పెట్టు బడులు, ఆడపిల్లల భవిష్యత్తుకు పెద్దపీట వేసేవారికి సుకన్య స మృద్ధి స్కీం (ఎస్ఎస్‌వై) సరైనది. నెలకు రూ.12,500 పెట్టుబడి (ఏటా రూ. 1.5 లక్షలు)తో 8 శాతానికి పైగా వడ్డీ అందితే ఆఖ ర్లో రూ.70 లక్షల వరకు అందుకునే సౌకర్యం ఈ పథకంలో ఉన్నది.ఎవరు అర్హులు?భారతీయులై ఉండాలి.ఆడపిల్లల తల్లిదండ్రులు లేదా గార్డియన్‌లకు మాత్రమే అర్హత ఉంటుంది.అమ్మాయి వయసు పదేండ్లు నిండేలోగానే స్కీం తీసుకోవాల్సి ఉంటుంది.ఒక్కరికి ఒక్క ఖాతానే తెరుస్తారు.కుటుంబంలో గరిష్ఠంగా ఇద్దరికి మాత్రమే స్కీం వర్తిస్తుంది.అవసరానికి నగదు తీసుకోవచ్చా?రెగ్యులర్ ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ), రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ), ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీం (ఈఎల్ఎస్ఎస్) తరహాలో కాకుండా ఇందులో నగదు ఉపసంహరణ కాస్త భిన్నంగా ఉంటుంది. ఎందకంటే ఈ పథకం ప్రధాన ఉద్దేశమే ఆడపిల్ల పెండ్లి, చదువుకు పైసలు అందిరావడం. అందుకే పథకం ప్రారంభించిన 21 సం



వత్సరాలకే మెచ్యూరిటీ ఉంటుంది. కానీ ఖాతా ప్రారంభించిన 15 ఏండ్లదాకా మీరు నగదును జమ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత 6 ఏండ్లపాటు ఎలాంటి పెట్టుబడి లేకపోయినా వడ్డీ జమవుతూ ఉంటుంది. అమ్మాయికి 18 ఏండ్లు దాటిన తర్వాత, ఆమె పెండ్లికి అవసరమైనప్పుడు ఈ నిధులను ఉపసం హరించుకునే వీలున్నది. అంతేగాక జమైన కార్పస్ మొత్తంలో 50 శాతం వరకూ బిడ్డ చదువు కోసం కూడా విత్‌డ్రా చేయవచ్చు. అయితే ఇందుకు ఆమె వయస్సు 16 ఏండ్లు దాటాలి లేదా కనీసం 10వ తరగతి పాసైనా అవ్వాలి. ఇక సంరక్షకుడో, తల్లి దండ్రులో మరణించినా ఈ నిధులను విత్‌డ్రా చేసుకోవచ్చు. లేదా ఖాతాదారు ఏదైనా తీవ్ర వ్యాధి బారినపడినా, మరణించినా కూడా ఈ నిధులను చెల్లిస్తారు. అయితే ఖాతా తెరిచిన 5 ఏండ్ల తర్వాతే వర్తిస్తుంది.ఖాతా ఎలా తెరవాలి?పోస్టాఫీసు, ఎంపిక చేసిన బ్యాంకుల్లో మాత్రమే ఈ స్కీం ఖాతాల్ని ఓపెన్ చేయవచ్చు. ఏడాదికి కనిష్ఠంగా రూ.250, గరిష్ఠంగా రూ.1.5 లక్షలదాకా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఒకేసారి లేదా వాయిదాల్లో కూడా పెటుబడిగా పెట్టే వెసులుబాటు ఉన్నది.వడ్డీరేటు ఎంత?ప్రతీ 3 నెలలకోసారి ఈ పథకం వడ్డీరేటును సమీక్షించి ఓ నిర్ణయం తీసుకుంటారు. ప్రభుత్వ సెక్యూరిటీల వడ్డీరేట్లలోని హెచ్చుతగ్గుల ఆధారంగా స్వల్ప మార్పులుంటాయి. ఈ ఏడాది జనవరి–మార్చికిగాను 8.2 శాతం వడ్డీరేటును నిర్ణయించారు. గతంలో ఓసారి ఏకంగా 9.2 శాతం వడ్డీనిచ్చారు. ఇప్పటిదాకా కనిష్ఠ స్థాయి 7.6 శాతం.వడ్డీని ఎలా జమ చేస్తారు?ప్రతి నెలా 5వ తేదీ నుంచి నెలాఖర్లోగా మీ ఖాతాలో ఉన్న సొమ్ముకు మాత్రమే వడ్డీని లెక్కిస్తారు. ఏటా ఆర్థిక సంవత్సరం ముగిశాకే (మార్చి 31 తర్వాత) ఈ వడ్డీని ఖాతాల్లో జమ చేస్తారు.పన్ను ప్రయో జనాలు?ఈ పథకంలో లాభం అంతా పన్ను మినహాయింపులదే. నగదు చెల్లించినా, ఉపసంహరించినా ఎలాంటి పన్నూ ఉండదు. సెక్షన్ 80సి కింద గరిష్టంగా రూ.1.5 లక్షల వరకూ ట్యాక్స్ డిడక్షన్ కోసం క్లెయిం చేసుకోవచ్చు.చివరగా..ఈ పథకానికి 21 ఏండ్ల సుదీర్ఘ లాకిన్ పీరియడ్ ఉంటుంది. లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్ తర్వాత పెద్ద మొత్తంలో సొమ్ము చేతికి రావాలనుకునేవాళ్లకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. మనం ఇన్వెస్ట్ చేసే వివిధ అసెట్ క్లాసుల్లో కొద్ది మొత్తాలను సేఫ్, కోసం కూడా చూడాలి.

# పన్ను ఆదా పెట్టుబడులు..

## సీనియర్ సిటిజన్ల కోసం ఉన్న మార్గాలేవి?

**హైదరాబాద్** :ఆర్థిక ప్రణాళికలో ట్యాక్స్ సేవింగ్స్ కీలకం. సరైన పద్ధతిలో ముందుకెళ్తే ఆకర్షణీయ స్థాయిలో పన్నులను ఆదా చేసుకోవచ్చు. సాధారణంగానే సీనియర్ సిటిజన్లకు మరిన్ని అవకాశాలుంటాయి. వాటిలో..ట్యాక్స్ సేవింగ్ ఎఫ్‌డీలుఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80సి కింద ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ)ల్లో పెట్టుబడులకు పన్ను మినహాయింపున్నది. ఏటా రూ.1.5 లక్షల దాకా పన్ను ఆదా చేసుకోవచ్చు. పైగా బ్యాంకుల్లో ఎఫ్‌డీలకు



వృద్ధులకైతే అదనపు వడ్డీ కూడా ఉంటుంది. అలాగే నెల, 3 నెలలు, వార్షిక ప్రాతిపదికన నగదునూ పొందవచ్చు.పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌సీనియర్ సిటిజన్లకు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) కూడా ఆకర్షణీయమైన పెట్టుబడి సాధనాల్లో ఒకటి. ఇదో సురక్షిత పెట్టుబడి మార్గం. పీపీఎఫ్‌ల్లో పెట్టుబడి ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను ఆదాకు అవకాశాన్నిస్తుంది. పీపీఎఫ్ ఖాతా పరిమితి 15 ఏండ్లు.ట్యాక్స్ ఫ్రీ బాండ్లుట్యాక్స్ ఉంటుంది.

## భార్య కావాలంటూ ఆటోకు హోర్డింగ్ పెట్టిన వ్యక్తి..

### వధువు కోసం వినూత్న ప్రకటన



**భోపాల్:** తనకు భార్య కావాలంటూ ఒక వ్యక్తి సొంతంగా ప్రచారం చేసుకుంటున్నాడు. తన వివరాలతో కూడిన హోర్డింగ్‌ను ఆటోకు ఉంచాడు. వినూత్న ప్రకటన ద్వారా వధువు కోసం అన్వేషిస్తున్నాడు. మధ్యప్రదేశ్ లోని దామోహ్‌లో ఈ సంఘటన జరిగింది. 29 ఏళ్ల దీపేంద్ర రాథోడ్ కాబోయే భార్య కోసం వినూత్న విధానాన్ని ఎంచుకున్నాడు. 'భార్య కావాలి' అంటూ తన వివరాలతో కూడిన హోర్డింగ్‌ను సొంత ఎలక్ట్రిక్ ఆటోకు ఏర్పాటు చేశాడు.
తన ఎత్తు, పుట్టిన తేదీ, సమయం, బ్లడ్ గ్రూప్, విద్యార్హతలు, గోత్రం వంటి వివరాలు అందులో పేర్కొన్నాడు.కాగా, సమాజంలో మహిళల కొరత వల్ల వధువు లభించడం లేదని దీపేంద్ర వాపోయాడు. తన తల్లిద ండ్రులు పూజల్లో బిజీగా ఉండటంతో తనకు భార్యను వెతకలేకపోతున్నట్లు తెలిపాడు. మ్యారేజ్ గ్రూప్‌లో చేరినప్పటికీ నగరానికి చెందిన వధువు దొరకలేదని చెప్పాడు. దీం తో భార్య కావాలంటూ హోర్డింగ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపాడు. తనకు కుల, మ త భేదాలు లేవని చెప్పాడు. ఏ మహిళ అయినా పెళ్లి ప్రతిపాదనతో తనను సంప్రదించవచ్చని తెలిపాడు. ఎప్పుడూ సంతోషంగా ఉండేలా భార్యను చూసుకుంటానని అన్నాడు.

## కాషాయ పార్టీలో చేరిన ప్రముఖ గిరిజన నేత




**జైపూర్** : లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రముఖ గిరిజన నేత మహేంద్రజిత్ మాలవ్య కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి కాషాయ తీర్థం స్వీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, బీజేపీ అనుసరిస్తున్న విలువలకు ఆకర్షితులై ప్రముఖ గిరిజన నేత మహేంద్రజిత్ సింగ్ మాలవ్య కాషాయ పార్టీలో చేరుతున్నారని రాజస్థాన్ బీజేపీ చీఫ్ సీపీ జోషీ తెలిపారు.ప్రధాని మోదీ నాయకత్వంలో గిరిజన ప్రాంతాల్లో గణనీయ అభివృద్ధి చోటుచేసుకుందని మాలవ్య స్వయంగా వెల్లడించారని చెప్పారు. ఆదివాసీ మహిళన దేశానికి రాష్ట్రపతిగా ఎంపిక చేయడం మోదీ సమర్ధ నాయకత్వానికి ప్రతీకని మాలవ్య పేర్కొనడం ప్రశంసనీయమని అన్నారు.ఇక దేశంలో కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితి ఎదురవుతోందని పార్టీని వీడేముందు మాలవ్య ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ విలువలను కోల్పోయి కొద్దిమంది చేతుల్లో బందీగా ఉందని అన్నారు. మాలవ్య కొంతకాలంగా కాంగ్రెస్ నాయకత్వం పట్ల అసంతృప్తిగా ఉన్నారు. ఆయన ప్రస్తుతం బన్‌స్వర జిల్లా బగిదొర అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు మరో షాక్..

### బీజేపీలో చేరిన మాజీ మంత్రి



**జైపూర్:** రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు మరో షాక్ ఎదురైంది. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి మహేంద్రజీత్ సింగ్ మాలవీయ బీజేపీలో చేరారు. సోమవారం ఉదయం రాజస్థాన్‌లోని బీజేపీ కార్యాలయానికి ఆయన చేరుకున్నారు. రాజస్థాన్ బీజేపీ ఇన్‌ఛార్జ్ అరుణ్ సింగ్, ఆ రాష్ట్ర చీఫ్ సీపీ జోషి, ఇతర బీజేపీ నేతల సమక్షంలో కాషాయ పార్టీ కండువా కప్పుకున్నారు. బన్స్వారా జిల్లాలోని బగిదొర ఎమ్మెల్యే అయిన మాలవీయ గిరిజన వగడ్ ప్రాంత అభివృద్ధి కోసం బీజేపీలో చేరినట్లు తెలిపారు. ఆదివారం ఢిల్లీలో బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసినట్లు చెప్పారు. బీజేపీ జాతీయ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం తనను ప్రభావితం చేసిందని తెలిపారు. అయోధ్య రామ మందిరం ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ బాయ్‌కాట్ చేయడం తనను బాధించిందని అన్నారు.కాగా, మహేంద్రజీత్ సింగ్ మాలవీయ 2008 నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. 2008 నుంచి 2013 వరకు, తిరిగి 2021 నుంచి 2023 వరకు మంత్రిగా పనిచేశారు. 1998లో బన్స్వారా నుంచి కాంగ్రెస్ టికెట్‌పై లోక్‌సభకు ఎన్నికయ్యారు.

## ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆధార్

### కార్డులు డీయాక్టివేట్ చేస్తున్నారు

### : మమతా బెనర్జీ



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణ చేశారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన ఆధార్ కార్డుల కేంద్రం డీయాక్టివేట్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎన్ఆర్సీని తీసుకువచ్చే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీల కార్డులను డీయాక్టివేట్ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో ఆమె రిపోర్టర్లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆధార్ కార్డుల డీయాక్టివేషన్ గురించి ప్రధాని మోదీకి లేఖ రాయనున్నట్లు ఆమె తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎందుకు భారీ సంఖ్యలో ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. మతువా వర్గానికి చెందిన ప్రజల ఆధార్ కార్డులను ఎక్కువగా డీయాక్టివేట్ చేసినట్లు ఆమె ఆరోపించారు.

## గన్స్‌తో కాల్పులు జరిపి..

### నగల వ్యాపారుల నుంచి బ్యాగ్ లాక్కెళ్లిన దుండగులు



**న్యూఢిల్లీ:** బైక్‌లపై వచ్చిన కొందరు దుండగులు గన్స్‌తో కాల్పులు జరిపి బెదిరించారు. నగల వ్యాపారుల వద్ద ఉన్న బ్యాగ్‌ను లాక్కొని పారిపోయారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రాత్రి 9 గంటలకు రద్దీగా ఉన్న సోనియా విహార్ ప్రాంతానికి నలుగురు వ్యక్తులు రెండు బైక్‌లపై చేరుకున్నారు. ముఖాలకు హెల్మెట్‌లు ధరించిన ఆ వ్యక్తులు రోడ్డు పక్కగా నడుస్తున్న నగల వ్యాపారి, అతడి కొడుకును గన్స్‌తో కొట్టారు. గాల్లోకి కాల్పులు జరిపి వారిని బెదిరించారు. నగల వ్యాపారి వద్ద ఉన్న బ్యాగ్‌ను లాక్కొన్నారు.కాగా, దుండగులు బైక్స్‌పై పారిపోయేందుకు ప్రయత్నించగా బాధిత నగల వ్యాపారి ఒక వ్యక్తిని వెనుక నుంచి పట్టుకున్నాడు.
దీంతో మిగతా వారు బైక్ దిగి వచ్చారు. ఆ వ్యక్తిని దారుణంగా కొట్టారు. అలాగే కాల్పులు జరిపి బెదిరిస్తూ బ్యాగ్‌తో సహా అక్కడి నుంచి పారిపోయారు. ఇది చూసి అక్కడి వారు షాక్ అయ్యారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఢిల్లీలో నేరాలు పెరుగతుండటంతో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి.

# మేడారం జాతరకోసం పోలీసుల ప్రత్యేక మొబైల్ ఆప్

**వరంగల్: ఫిబ్రవరి, 19**
ఈ నెల 21 న ప్రారంభం కానున్న తెలంగాణ కుంభమేళా "మేడారం జాతర" కి ములుగు పోలీస్ డిపార్టుమెంటు భక్తుల భద్రత మరియు సౌలభ్యం కోసం విస్తృత ఏర్పాట్లు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం ప్రత్యేక మొబైల్ ఆప్ ను రూపొందించారు. దీని ద్వారా మేడారం వచ్చే భక్తులకు తెలియవలసిన వివరాలు, ప్రయాణం, సూచనలు వంటి అంశాలు ఉంచారు. అందరికి అర్థం అయ్యే విధంగా ఈ ఆప్ తెలుగు మరియు ఇంగ్లీష్ బాషలలో సమాచారం అందుబాటులో ఉంటుంది. ఈ అప్ లోని అంశాలు మేడారం జాతర యొక్క విశిష్టత, చరిత్ర, జాతర యొక్క కార్యక్రమ సరళి, తేదీలు, రోజువారీ కార్యక్రమాల వివరాలతో పాటు, జాతర జరిగే 4 రోజులలో ఉండే రద్దీ దృశ్యా ప్రయాణికులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి స్వంత లేదా ప్రైవేట్ వాహనాలకు, ఆర్టీసీ బస్సులకు వేరు వేరు మార్గాలు అలాగే రావడానికి, తిరిగి వెళ్ళడానికి వేరు వేరు మార్గాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి స్వంత లేదా ప్రైవేట్ వాహనాల ద్వారా వచ్చువారు ఏ ఏ మార్గాల ద్వారా రావచ్చు, ఎక్కడి నుండి ఎంత దూరం ఎక్కడెక్కడ దారి మళ్లింపులు ఉంటాయి, ఏ మార్గాల ద్వారా వచ్చే వారికీ ఏ పార్కింగ్ స్థలాలు అందుబాటులో ఉంటాయి, ఏ మార్గం ద్వారా వచ్చిన వారు తిరిగి ఏ మార్గం ద్వారా తమ గమ్య స్థానం చేరుకోవచ్చు వంటి అంశాలను, దారిలో పాటించవలసిన సూచనలను, మ్యాప్ లు మరియు ప్రస్తుత స్థానం నుండి ప్రత్యక్ష గూగుల్ మ్యాప్ ద్వారా మేడారం చేరుకోవడానికి దారి సూచనలతో పాటుగా ఉంచారు. అలాగే మేడారం చుట్టుప్రక్కల ఉన్న 30కి పైగా పార్కింగ్ స్థలాలను భూ ఉపరితల అనుసంధానం చేసి (జియో ట్యాగ్గింగ్) ఆప్ వాడే వారు తమ ఉన్న స్థలం నుండి అక్కడికి గూగుల్ మ్యాప్ ద్వారా చేరుకునే విధంగా సూచనలను అందించడం, పార్కింగ్ సామర్థ్యం, పార్కింగ్ స్థలం విస్తీర్ణత, వంటి అంశాలు, ఆ పార్కింగ్ స్థలం నుండి అమ్మవారి గద్దెలకు సుమారు దూరం, పార్కింగ్ స్థలాల నుండి ఆర్టీసీ వారు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సదుపాయం నుండి సుమారు దూరం వంటి సమగ్ర సమాచారాన్ని అందుబాటులో ఉంచారు. అలాగే ఆర్టీసీ బస్సుల ద్వారా, రైలు మార్గాల ద్వారా వచ్చే మార్గాలు, తగిన సమాచారం ఉంది. భక్తులు ముఖ్యముగా తెలుసుకోవలసిన జాతర ప్రదేశాలైన జంపన్న వాగు, ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం, అమ్మవారి గద్దెల దర్శనం క్యూ లైన్లు వివరాలు ఉన్నాయి. అలాగే తప్పి పోయే వారి సహాయార్థం ఈ సారి ప్రత్యేకంగా సహాయ, సమాచార కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇటువంటి వారి ఫోటోలు, వివరాలు తెలపడానికి అతిపెద్ద తెరలను అందరు భక్తులకు కనబడే విధంగా పలు ప్రదేశాలలో ఏర్పరిచి ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా పర్యవేక్షించనున్నారు. అటువంటి సహాయ కేంద్రాల వివరాలు, అదే విధంగా ఎవరైనా తమ వారు తప్పి పోయినా లేదా తప్పి పోయినవారు కనిపించినా, ఈ ఆప్ ద్వారా ఫోటో మరియు వారి ప్రదేశం వివరాలతో సమాచారం అందించవచ్చు. ఇవే కాకుండా భక్తులు ఏవైనా ఇబ్బందులు లేదా సంఘటనలు ఎదురైతే వాటిని కూడా పోలీసువారికి ఈ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. జాతర ప్రాముఖ్యత మరియు రద్దీ దృష్యా పౌరులు ఎటువంటి జాగ్రత్తలు ట్రాఫిక్ పరంగా, మరియు భద్రత పరంగా తీసుకోవాలి, సూచనలు, పాటించవలసిన నియమాలు సవివరంగా ఇవ్వబడినాయి. ఒక్కసారి ఈ ఆప్ ని డౌన్లోడ్ చేసుకున్న తర్వాత అంతర్జాలం (ఇంటర్నెట్) సదుపాయం లేకపోయినా వీలైనంత ఎక్కువ సమాచారాన్ని చూడగలిగేలా, ముఖ్యంగా జాతర పరిసర ప్రాంతాలలో ఉన్న పార్కింగ్ స్థలాలు, ఆర్టీసీ పార్కింగ్, జంపన్న వాగు, దర్శనం ప్రదేశాల మధ్య దారి ని ఇంటర్నెట్ కనెక్షన్ లేకుండానే చూసుకునే విధంగా ఈ ఆప్ ను రూపొందించారు. ఈ ఆప్ ను డౌన్లోడ్ చేసుకున్న తర్వాత ఒక్కసారి ఈ ఆఫ్లైన్ మ్యాప్ ఓపెన్ చేసుకుంటే, ఇంటర్నెట్ లేకున్నా కూడా పని చేయడం దీని ప్రత్యేకత. జాతర సమయంలో లో వచ్చే భక్తులకు అధిక రద్దీ కారణంగా ఇంటర్నెట్ కనెక్షన్ లేదా మొబైల్ సిగ్నల్ లేకున్నా, జాతర ముఖ్య ప్రదేశాల మధ్య ఇది దారి చూపించడం ఉపయోగకరంగా ఉంటుంది. మేడారం ప్రవేశం, నిష్క్రమణ చుట్టుప్రక్కల ప్రదేశాల మార్గాలు, రహదారులు సూచించే మార్గ సూచిక మ్యాప్, అత్యవసర సమాచారం, చేయవలసినవి, చేయకూడనివి, సలహాలు, సూచనలు అందించడం, ఇతరులకు పంచుకోవడం వంటి సదుపాయాలతో పాటు, ఎప్పటికప్పుడు పోలీసులు పౌరులకు నేరుగా సమాచారం అందించడానికి వీలుగా ప్రకటనలు శీర్షిక కూడా చేర్చబడినది. ఈ ఆప్ ను హైదరాబాద్ కు చెందిన విమాక్స్ ఈ-సొల్యూషన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ అనే సంస్థ ద్వారా రూపొందించబడింది.





## పినపాక ఎమ్మెల్యే తో ఫోన్ లో మాట్లాడిన మద్దిశెట్టి



**అశ్వాపురం: ఫిబ్రవరి, 19** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల పరిధిలోని జగ్గారం రెవిన్యూ పరిధిలో గల సర్వే నెంబర్ 400, 400/2 చింతిర్యాలగూడెం గ్రామపంచాయతీ సర్వే నెంబర్ 191/1,192/2,190 లో గల భూములపై ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు సర్వే చేసి 8 నెలల గడుస్తున్నా ఇంతవరకు సర్వే రిపోర్ట్ ఇవ్వట్లేదు అదే విధంగా పట్టాలు ఇచ్చే విషయంలో జాప్యం చేస్తున్నారని, అదే విధంగా నెల్లిపాక రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమలను ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని డీసీసీ భద్రాద్రి కొత్తగూడెం జనరల్ సెక్రటరీ మద్దిశెట్టి సామెలు పినపాక ఎమ్మెల్యే కి లేఖ రాయడం జరిగింది. పినపాక ఎమ్మెల్యే తో ఫోన్ లో మాట్లాడిన మద్దిశెట్టి అట్టి లేఖను కార్యకర్తలు అయినా ఊకే సాయి కుమార్, కోరాం సురేష్, రవి, నరసింహారావు, నాగరాజు, జి. నరసింహారావు, మంగపతిరావు, రాజేష్ తదితరులు వెళ్లి పినపాక ఎమ్మెల్యే కి లేఖను అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫోరెస్ట్ మరియు రెవెన్యూ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

## ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాహకం వల్ల మహిళ మృతి

### ఆందోళన చేపట్టిన గ్రామస్తులు





**భద్రాచలం: ఫిబ్రవరి, 19 :** భద్రాచలంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఫారెస్ట్ కోటర్స్ ఎదురుగా ఒక ప్రైవేటు ఆసుపత్రి వద్ద మహిళ మృతి పట్ల ఆందోళన. వివరాల్లోకి వెళితేపిచ్చుకలపాడు కు చెందిన ఒక మహిళ జ్వరంతో ఆ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరింది. ప్లేట్లెట్స్ తక్కువగా ఉన్నాయని చెప్పిన వైద్యులు సోమవారం ఉదయం సీరియస్ గా ఉంది అర్జెంటుగా ఖమ్మం తీసుకెళ్లాలని చెప్పారు వెంటనే కుటుంబ సభ్యులు ఖమ్మం తీసుకెళ్లి ఆసుపత్రిలో చేర్చిన వెంటనే ఆ మహిళ మృతి చెందింది.మృతి చెందిన మహిళకు ఒక ఏడాది పాప కూడా ఉంది. దీంతో పిచ్చుకలపాడు గ్రామస్తులు ఆస్పత్రి వద్ద వైద్యులతో వివాదానికి దిగారు. అంతా నార్మల్ గా ఉంది అని చెప్పి సీరియస్ కండిషన్లో తీసుకు వెళ్ళమని చెప్పారని గొడవ చేశారు.దీంతో ఆసుపత్రి వారు మూడు రోజులకు 70000 బిల్లు అయింది . బిల్లు కట్టకుండా సెటిల్ మెంట్ చేశారు. ఆర్టీసీ బస్టాండ్ వెనక గల ఒక ఆసుపత్రి నిర్వహకుడు పాప పేరు మీద 50 వేలు డిపాజిట్ చేస్తామని సెటిల్మెంట్ చేసినట్లు తెలిసింది. ఆస్పత్రి వారి లోపం ఏమీ లేకుండా ఎందుకు 50,000 ఇస్తామని ఒప్పుకున్నారో తెలియాల్సి వుంది.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి : మిర్యాలగూడ ఎమ్మెల్యే



**నల్లగొండ జిల్లా:**
మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వేద శ్రీ ఆయుష్మాన్ భవ ఫౌండేషన్ నిర్వహకులు చిలుక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేస్తే రక్తమార్పిడి ద్వారా అవసరమైన వారికి ఇవ్వబడుతుందని,శస్త్ర చికిత్స లేదా గాయం కారణంగా కోల్పోయిన రక్తాన్ని భర్తీ చేయడంలో మార్పిడికి సహాయపడుతుందని అన్నారు.రక్తాన్ని సరిగ్గా తయారు చేయకుండా నిరోధించే రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులకు కూడా ఉపయోగ పడుతుందన్నారు. యువతీ,యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని, రక్తదానం చేసి ప్రాణ దాతలుగా మారాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేదశ్రీ ఆయుష్మాన్ భవ ఫౌండేషన్ సభ్యులు బిఎల్ఆర్ బ్రదర్స్,అర్జున్, స్కైలాబ్ నాయక్,సిద్దు నాయక్,మునీర్ అలీ, రక్తదాతలు,యువతి యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్,మరియు గురుజి జయంతి వేడుకలు



ముధోల్ :
మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఈరోజు ఛత్రపతి శివాజీ జయంతి మరియు గురూజీ జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. ప్రధానాచార్యులు సారథి రాజు శివాజీ చరిత్రను గురూజీ సేవలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ప్రబంధకారిణి సభ్యులు, ఆచార్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు అండగా నిలిచిన నీలం మధు ముదిరాజ్



**సిద్దిపేట జిల్లా: గజ్వేల్** మండలం కోల్గురు గ్రామంలో తల్లిదండ్రులు అనారోగ్యం కారణంతో గత రెండు నెలల క్రితం చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎన్ఎంఆర్ ట్రస్టు అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ పిల్లల పేరిట రెండు లక్షల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ?1,50,000 ఫిక్స్ డిపాజిట్ చేశామని, 50000 నగదు తో పాటు ప్రతినెల తమ ఖర్చులకు డబ్బులు వచ్చే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు. వారిని గురుకుల పాఠశాలలో చదివించడానికి అయ్యే ఖర్చులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని భరోసా కల్పించారు. తన దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరించే విదంగా కృషీ చేస్తామన్నారు.ముదిరాజ్ లను బిసి డి నుండి బీసీ ఎ కు తీసురావలని,కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన విధానం బీసీ కుల గణన తీర్మానం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ముదిరాజు ల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ముదిరాజ్ లకు ఉన్న సమస్యలును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విదంగా కృషి చేస్తానని అన్నారు.అనంతరంగజ్వేల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నీలం మధును ఘనంగా సన్మానించారు.

## విప్లవ పార్టీల ఐక్యత మహాసభలను జయప్రదం చేయండి

**జూలూరుపాడు ఫిబ్రవరి,19:** మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరుగు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, సిపిఐ ( ఎంఎల్ )ఆర్ఐ, పిసిసి సిపిఐ (ఎం ఎల్) 3 విప్లవ పార్టీల ఐక్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయాలనిసిపిఐ(ఎం ఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ పిలుపు ఇచ్చారు. సోమవారం



జూలూరుపాడు మండల పరిధిలో అన్నారు పాడు గ్రామంలో పార్టీ కార్యకర్తలతో కలిసి జాతియ ఐక్యత మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ రైతులు ,కార్మికులు ,ఉద్యోగ సంఘాలు ,రైతు కూలీలు ఈ సభలలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. . దేశంలో మారుతున్న పరిస్థితులను , అంచనా వేసి పేద ప్రజల హక్కుల కోసం, శ్రామిక వర్గ రాజ్యం కోసం ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో మాత్రమే నిర్వహించడం జరిగిందని కృష్ణ తెలిపారు. నేడు దేశంలో ప్రజాపంథా పార్టీతో పాటు సిపిఐ ఎంఎల్ ఆర్ఐ, పీసీసీ సిపిఐ ఎంఎల్ పార్టీలు విలీనమై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దేశ వ్యాప్త పార్టీగా ఆవరభిస్తున్న జాతీయ మహాసభలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన వివరించారు. జాతీయ మహాసభల సందర్భంగా జరుగుతున్న గొప్ప బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కృష్ణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ , మండల కార్యదర్శి భానోత్ ధర్మ, నాయకులు ధనవంతురావ్, సేవియా, కైలా, సుజాత, సర్దార్, నరేష్, శ్రీను, ఈరు, బీమా, చిన్నా, జగదీష్,వీరభద్రం, మధు, తావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తానూర్ మండల కేంద్రానికి మాజీ ఎమ్మెల్యే రాక




**తానూర్:ఫిబ్రవరి 19**
నిర్మల్ జిల్లా తానూర్ మండలానికి నేడు మంగళవారం 11 గంటలకు కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ రావు పటేల్ రానున్నట్లు మండల అధ్యక్షులు హనుగుందే పుండ్లిక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు బోల్సా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని.మండల గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు,వచ్చి విజయవంతం చేయాలని కోరారు

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**జూలూరుపాడు ఫిబ్రవరి, 19:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మాచినపేట తండా నివాసి మూడు బద్రు నేజి. దంపతుల కుమారుడు. రాంబాబు జ్ఞానేస్వరి వివాహ వేడుకకు జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రధాన అనుచరులు మండల పార్టీ ఉపాధ్యక్షులు లాకావత్ లచ్చు నాయక్, వైరా నియోజకవర్గ మీడియా సెల్ కోఆర్డినేటర్ చాపలమడుగు నరసింహారావు, ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ బానోత్ బాబు, కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ తాళ్లూరి అచ్చయ్య, చీపు శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## దుబ్బా వారి వివాహ వేడుకలో పాల్గొన్న అంజి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రావు



**ములకలపల్లి ఫిబ్రవరి 19**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంములకలపల్లి మండలం పాతూరు గ్రామంలో జరిగిన దుబ్బా వీరస్వామి శిరిష ల వివాహ వేడుకలో పాల్గొని వధూవరుల ను ఆశీర్వదించి న కాంగ్రెస్ నాయకుడు ములకలపల్లి మాజీ జడ్పిటిసిబత్తుల అంజి బాబుమండలలి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లితాంద్ర ప్రభాకర్ రావుఈ వేడుకలో ఎంపీటీసీలు సున్నం సునీత తాటి తులసీ మండల కాంగ్రెస్ నాయకులు గాడి తిరుపతి రెడ్డి పర్శిక ప్రసాద్ భుక్యా పత్తిలాల్ మిడియం నారాయణ సున్నం బుచ్చిబాబు యూత్ కాంగ్రెస్ నాయకులు కటికనేని ఆదిత్య పాలకుర్తి సుమిత్ పాల్గొన్నారు.

# విమానం హైజాక్ కథాంశంతో 'యోధ'.. ఇంట్రెస్టింగ్‌గా టీజర్




ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్‌జోహర్ నిర్మిస్తున్న తాజా చిత్రం 'యోధ'. గతా ఏడాది షేర్షాతో హిట్ కొట్టిన బాలీవుడ్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా ఈ సినిమాలో హీరోగా నటిస్తుండగా.. దిశా పటానీ, రాశి ఖన్నా కథనాయికలుగా నటిస్తున్నారు. సాగర్ అంబ్రే, పుష్కర్ ఓజా ఈ సినిమాను సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు.

ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ సినిమాపై ఎక్కడలేని అంచనాలు క్రియేట్ చేశాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు.ఇక ఈ టీజర్ గమనిస్తే.. టెర్రరిస్టులు విమానం హైజాక్ చేసినట్లు చూపించారు. అయితే ఈ హైజాక్‌లో చిక్కుకున్న ప్రజల ప్రాణాలను కాపాడే కమాండర్ ఆఫీసర్‌గా సిద్ధార్థ్ మల్హోత్రా కనిపించబోతుండగా.. రాశి ఖన్నా ప్రభుత్వ అధికారిణి పాత్రలో నటిస్తోంది. ఈ టీజర్‌లో సిద్ధార్థ్ మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్నాడు.

ఈ సినిమాను 15 మార్చి 2024న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అమెజాన్ స్టూడీయోస్, ధర్మ ప్రొడక్షన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.




# 3 రోజుల్లో రూ.20 కోట్లు.. సైలెంట్‌గా కలెక్షన్స్ కొల్లగొడుతున్న

## 'ఊరు పేరు భైరవకోన'



టాలీవుడ్ నటుడు సందీప్ కిషన్ నటించిన తాజా చిత్రం ఊరు పేరు భైరవకోన . ఫాంటసీ డ్రామా నేపథ్యంలో వచ్చిన ఈ సినిమాకు వీఐ ఆనంద్ దర్శకత్వం వహించాడు. వర్ష బొల్లమ్మ కావ్య థాపర్ హీరోయిన్‌లుగా నటించారు. ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి ప్రస్తుతం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ముఖ్యంగా ఈ సినిమాకు ప్రీమియర్ షోలకే మంచి టాక్ రావడంతో విడుదల తరువాత సందీప్ కిషన్ హిట్ కొట్టడం ఖాయం అనుకున్నారు. అయితే చెప్పినట్లుగానే ఈ సినిమా మొదటి రోజే మంచి ఓపెనింగ్స్ రాబట్టింది. ఫస్ట్ డే వరల్డ్ వైడ్‌గా రూ. 6 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇక తాజాగా ఈ సినిమా మూడో రోజు రికార్డ్ కలెక్షన్స్ సాధించింది. ఈ సినిమా మూడు రోజులకు గాను వరల్డ్ వైడ్‌గా రూ.20 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. ఇక రానున్న వారం రోజులు పెద్ద సినిమాలేవి విడుదల లేకపోవడంతో ఈ వసూళు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా తెరకెక్కించారు. ఇక టైగర్ తర్వాత సందీప్ కిషన్, వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో వచ్చిన రెండో సినిమా ఇది.

# ఆఫీషియల్.. 'ఆర్‌సీ16'లో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్



దివంగత అందాల తార శ్రీదేవి గారాలపట్టిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది బాలీవుడ్ నటి జాన్వీకపూర్ ఈ భామ ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీపై ఫోకస్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎన్టీఆర్ జోడీగా 'దేవర' సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుండగా.. దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా షూటింగ్‌లో ఉండగానే జాన్వీ కపూర్ మరో తెలుగు సినిమాకు ఒకే చెప్పింది.మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సీ16' వర్కింగ్ టైటిల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ కలసి ఈ ప్రాజెక్టును నిర్మించనున్నాయి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దనున్నారు మేకర్స్. అయితే ఈ సినిమాకు సంబంధించి నటీనటుల ఆడిషన్స్ తెలిసిందే.

# 'ఆపరేషన్ వాలెంటైన్' ట్రైలర్ రిలీజ్ చేయనున్న సల్మాన్ ఖాన్, రామ్‌చరణ్




టాలీవుడ్ మెగా హీరో వరుణ్ తేజ్ నటిస్తున్న తాజా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. శక్తిప్రతాప్ సింగ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ కథనాయికగా నటిస్తుంది. ఈ మూవీని మార్చి 1న విడుదల చేయనున్నారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ స్ట్రైక్ పాటు సాంగ్స్ విడుదల చేయగా ప్రేక్షకుల వద్ద నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి ఫైనల్ స్ట్రైక్ (ట్రైలర్) రేపు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ ట్రైలర్‌ను తెలుగులో మెగా హీరో రామ్ చరణ్‌తో అలాగే హిందీలో సల్మాన్ ఖాన్ లాంచ్ చేయించనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. మంగళవారం ఉదయం ఈ చిత్ర ట్రైలర్ విడుదల కానుంది. వార్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండగా..

పాకిస్తాన్‌లో ఉన్న టెర్రరిస్ట్‌లను అంతమొందించడానికి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చేసే మిషనే ఆపరేషన్ వాలెంటైన్ అని తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో మిర్ సర్వార్, నవదీప్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు.

# బాఫ్టా అవార్డుల వేడుకలో మెరిసిన దీపికా పదుకొణె.. వీడియో వైరల్



ప్రపంచ చలన చిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 77వ బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్అవార్డుల వేడుక ఆదివారం రాత్రి లండన్‌లో అట్టహాసంగా జరిగిన విషయం తెలిసిందే. ఇక ఈ అవార్డు వేడుకలో బాలీవుడ్ నటి దీపికా పదుకొణె స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ప్రముఖ బాలీవుడ్ డిజైనర్ సబ్యసాచి చీరలో ఈ వేడుకకు వచ్చిన దీపికా వేదికపై మెరిసిపోయారు. ఇక బాఫ్టా అవార్డుల ప్రదానోత్సవంలో ఆమె ప్రజెంటర్‌గా వ్యవహరించారు. 'బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ఇంగ్లిష్ లాంగ్వేజ్' అనే కేటగిరీలో అవార్డు గెలుచుకున్న 'ది జోన్ అఫ్ ఇంట్రెస్ట్' సినిమాకు దీపికా అవార్డును ప్రదానం చేశారు. అయితే భారత్ నుంచి ఈ వేడుకలో పాల్గొన్న ఏకైక భారతీయ నటి దీపికానే కావడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.మరోవైపు ఈ అవార్డుల్లో హాలీవుడ్ చిత్రం 'ఓపెన్‌హైమర్' సత్తా చాటింది. ఏకంగా ఏడు విభాగాలలో అవార్డులు గెలుచుకుంది. ఈ సినిమాకు ఉత్తమ నటుడిగా (సిలియన్ మర్ఫీ), ఉత్తమ దర్శకుడిగా (క్రిస్టఫర్ నోలన్), ఉత్తమ సహాయ నటుడిగా (రాబర్ట్ డౌనీ జూనియర్), ఉత్తమ ఒరిజినల్ స్కోర్ (లుడ్విగ్ గోరాన్సన్), ఉత్తమ చిత్రం సహా మొత్తం ఏడు విభాగాల్లో అవార్డులు గెలుచుకుంది.

# తెలుగులో మమ్ముట్టి 'భ్రమయుగం'.. రిలీజ్ డేట్ ఫిక్స్




మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన తాజా పాన్ ఇండియన్ థ్రిల్లింగ్ చిత్రం 'భ్రమయుగం' . ఈ సినిమాకు భూతకాలం ఫేమ్ రాహుల్ సదాశివన్ దర్శకత్వం వహించారు.. వైనాట్ స్టూడియోస్ సమర్పిస్తోన్న ఈ చిత్రానికి నైట్ షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై చక్రవర్తి రామచంద్ర అండ్ ఎస్. శశికాంత్ నిర్మించారు. ఫిబ్రవరి 15న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ముఖ్యంగా ఈ సినిమా చూసిన ప్రేక్షకులు మూవీపై ప్రశంసలు కురిపిస్తున్నారు. చాలా రోజులకు బ్లాక్ అండ్ వైట్ థీమ్‌లో సినిమా చూశామని చెబుతున్నారు. అయితే ఈ చిత్రం మలయాళంలో కలెక్షన్ల పరంగా దూసుకుపోతున్న తెలుగు వెర్షన్ మాత్రం ఇంకా విడుదల కాలేదు. ఈ సినిమా తెలుగులో ఎప్పుడు విడుదలవుతుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ తెలుగు సినీ లవర్స్ ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

అయితే ఈ క్రమంలోనే వారికి గుడ్ న్యూస్ అందించింది తెలుగు నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైనమెంట్స్. ఈ సినిమా తెలుగు హక్కులను సితార ఎంటర్‌టైనమెంట్స్ దక్కించుకున్నట్లు ప్రకటించింది. దీనితో పాటు విడుదల తేదీని కూడా అనౌన్స్ చేసింది. ఈ సినిమాను తెలుగులో ఫిబ్రవరి 23న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com